APTEL/2008/28200

## గంజాయి పై ఉక్కు పాదం

హైదరాబాద్ : యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. బుధవారం జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో అయన పాల్గోన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వ్యసనాలకు బానిసలైన కొంతమంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలి.



# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

## రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదు

రంగారెడ్డి సెప్టెంబర్ 11 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లో పర్యటిస్తూ భారత్ ను కించపర్చడమే కాకుండా ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తున్న రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు. "మిస్టర్ రాహుల్ గాంధీ... క్విట్ ఇండియా" అని నినదించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి పోటీ చేయబోతున్నాయని చెప్పిన బండి సంజయ్... అందరూ కలిసి పోటీ చేసినా ఈసారి జీహెచ్ఎంసీపై కాషాయ జెండాను ఎగరేసి తీరుతామని, మేయర్ పదవిని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. "రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తడనుకున్న. కానీ రేవంత్ తో సాధ్యం కావడం లేదు. ఎందుకంటే కేసీఆర్ కు కాంగ్రెస్ లో ఎవరిని పట్టుకుంటే పనైతదో తెలుసు.

సంపుటి: 16 సంచిక : 116 కరీంనగర్ గురువారం, సెప్టెంబరు 12, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# ఆక్రమణదారులు జైలుకు వెళ్లాల్సిందే



హైదరాబాద్, సెప్టెంబర్ 11 : హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు రేవంత్. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమనదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు రేవంత్ రెడ్డి. 50 ఎకరాల్లో వరంగల్‌లో మరో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్‌లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు ఉద్యోమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులేనని అందుకే వారు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించాలని అన్నారు రేవంత్. అదే టైంలో తెలంగాణ యువతను వ్యసనాల బారిన పడేస్తున్న డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోందన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని... డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు. కాస్మెటిక్ పోలీసింగ్ కాకుండా కాంక్రీట్ పోలీసింగ్ అవసరమన్నారు రేవంత్. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమన్నారు రేవంత్ రెడ్డి. యువత ప్రాణత్యాగంతో సాధించుకున్న తెలంగాణ తొమ్మిదేళ్ళుగా అనేక సమస్యలు ఎదుర్కొందన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని గుర్తు చేశారు. అన్నింటినీ చూసిన ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి దయతో ప్రజాప్రభుత్వ ఏర్పడిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు పేర్కొన్నారు రేవంత్. ఒక్కో వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ వచ్చామని ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా ప్రక్షాళించామన్నారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేసారు.

547 మంది ఎస్ ఐలు

తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడం, ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోందన్నారు రేవంత్. కేవలం 28రోజుల్లోనే 22 లక్షల 22 వేల 685 రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేసి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. కడుపు కట్టుకుని నిధులు సేకరించి రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని అభిప్రాయపడ్డారు...తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడెమిలో సబ్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది.

## వరదలపై అలసత్వం వద్దు : మంత్రి తుమ్మల సమీక్ష

భద్రాద్రి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో గోదావరి వరదల సమిక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు సమిక్ష సమావేశానికి హాజరయ్యారు. అనంతరం మంత్రి తుమ్మల అధికారులతో మాట్లాడుతూ గోదావరి నది 70 అడుగులు వచ్చినా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగవద్దని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని అవసరమైతే గతంలో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ పని చేసిన అధికారులను ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని అడిగి తెలుసుకుని ప్రజలకు సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మొట్టమొదటిసారి భద్రాచలం పట్టణంలో వర్షం కారణంగా వరద వచ్చింది కానీ గోదావరి నీరు మాత్రం పట్టణంలోకి రానీయకుండా అధికారులు చర్యలు చేపట్టారని అధికారులు అందరికీ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా దుమ్ముగూడెం చర్ల వంటి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి పాఠశాలలు మరియు హాస్టల్స్ ఏవైనా వరద ముంపు కి గురి అయితే వెంటనే అక్కడున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించే విధంగా ఐటీడీఏ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న జితేష్ వి పాటిల్ కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని కాబట్టి అధికారులు అందరూ ఏది కావాలి అన్న అతనిని అడిగి పనిచేయించుకోవాలని లేదా నాతో చెబితే కలెక్టర్ కి చెప్పి ఆ పనులను చేయిస్తానని ఆయన అన్నారు అనంతరం జిల్లాలో పనిచేస్తున్న ఎస్పి రోహిత్ రాజ్ కూడా జిల్లాను శాంతి భద్రతల జిల్లాగా తీర్చిదిద్దరు ముందడుగు వేస్తున్నారని దానికి అందరూ సహకరించాలని అంతేకాకుండా శాంతిభద్రతలకు వికాటం కలిగించే వారందరూ కూడా ఆలోచన చేసుకుని శాంతి భద్రతలను కచ్చితంగా పాటించాలని లేకపోతే వారి పని వారు చేసుకుని పోతారని భద్రతలకు ఎవరైతే వివాదం కలిగించే వారు ఉన్నారు ఇది ఒక హెచ్చరిక అని ఆయన అన్నారు.

## ఎలక్ట్రానిక్ సెక్టార్‌లో దూసుకుపోతోన్న భారత్

### సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు

### ఈ దశాబ్దం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లు చేరుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



గ్రేటర్ నోయిడా సెప్టెంబర్ 11 డిజిటల్ యుగానికి సెమీకండక్టర్ ఆధారమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం ప్రధాని మోడీ తన నివాసం 7 లోక్ మార్గ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఈ రంగంలోని అనుభవజ్ఞులతో మోడీ సమావేశమయ్యారు. ప్రజాస్వామ్యం, సాంకేతికత మానవాళి ప్రయోజనం కోసం కలిసి పనిచేయాలని డిజిటల్ యుగానికి సెమీకండక్టర్ ఆధారమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం ప్రధాని మోడీ తన నివాసం 7 లోక్ మార్గ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఈ రంగంలోని అనుభవజ్ఞులతో మోడీ సమావేశమయ్యారు. ప్రజాస్వామ్యం, సాంకేతికత మానవాళి ప్రయోజనం కోసం కలిసి పనిచేయాలని సూచించారు. సెమీకండక్టర్ రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదగడానికి భారత్‌కు అన్ని సామర్థ్యాలు ఉన్నాయని, భారతదేశంలో గరిష్ట సంఖ్యలో సెమీకండక్టర్లను తయారు చేయడం ద్వారా తాము మా అవసరాలను తీర్చడమే కాకుండా ప్రపంచానికి సరఫరా చేస్తామని వెల్లడించారు.

# కేంద్ర బృందంలో సీఎస్ శాంతి కుమారి భేటీ



హైదరాబాద్ సెప్టెంబర్ 11 :: రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటనకు వచ్చింది. ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు.

## దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలిచిన రాహుల్ గాంధీ: కేంద్ర మంత్రి అమిత్ షా డిమాండ్



న్యూ డిల్లీ సెప్టెంబర్ 11 : అమెరికా పర్యటనలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. దేశంలో రిజర్వేషన్‌లు, తదితర అంశాలపై అమెరికాలో రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో మన దేశాన్ని కించపర్చే వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ క్రమంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్ గాంధీకి తాను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నానని, బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరని అన్నారు.అదేవిధంగా దేశ భద్రతతో ఎవరూ ఆటలాడలేరని అమిత్ షా హెచ్చరించారు. రాహుల్ గాంధీ ప్రతిసారీ దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారని ఆరోపించారు. ఆయన దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రకటన మరోసారి బయటపెట్టిందని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## ఉప ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

హైదరాబాద్, సెప్టెంబర్ 11 : ఫిరాయింపు ఎమ్మెల్యేలపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరిస్తోంది. త్వరగా నిర్ణయం తీసుకోవాలంటూ బుధవారం అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులును కలిశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని సెక్రెటరీకి తెలిపారు. సమావేశం తర్వాత తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు వివేకానంద, కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దానం నాగేందర్‌తో పాటు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై కాలయాపన చేయకుండా చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రెటరీకి వినతిపత్రం ఇచ్చామన్నారు వివేకానంద. అలా కాదని టైం పాస్ చేసేలా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలంటే ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలపై పిటిషన్ స్పీకర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందన్నారు. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై తమకు గౌరవం ఉందని, ఆయన తన గౌరవాన్ని తగ్గించుకునే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని దేశం మొత్తం రాహుల్ గాంధీ చెప్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అరికెపూడి గాంధీ ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు.హైకోర్టు తీర్పు తర్వాత బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని, వారిని రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు.

# రేవంత్ తో పవన్ భేటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 11 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ మధ్య కాలంలో భారీగా వరదలు వచ్చి ఖమ్మం మొత్తాన్ని నీట ముంచేశాయి. దీంతో బాధితులను ఆదుకునేందుకు తన వంతుగా కోటి రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఆ చెక్‌ను స్వయంగా సీఎం రేవంత్‌ను కలిసి పవన్ కల్యాణ్ అందజేశారు. సీఎం ప్రత్యేక నిధికి ఈ విరాళాన్ని ప్రకటించిన పవన్ కల్యాణ్ బుధవారం సీఎంను కలిసి చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వరద సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య మధ్య మాటామంతీ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇటు తెలంగాణ.. అటు ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాల్లోనూ వరద బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా మహబూబాబాద్ తోపాటు ఖమ్మం.. విజయవాడ నగరాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఖమ్మంలో మున్నేరు, విజయవాడలో బుడమేరు బీభత్సం సృష్టించాయి.. విజయవాడలో కొన్ని కాలనీలు నీటమునిగాయి.. లక్షలాది మంది ప్రభావితమయ్యారు.. చాలా మందిని రెస్క్యూ చేసి కాపాడారు. భారీ వర్షాలు, వరదలకు తెలంగాణలో 33 మంది మరణించగా.. ఆంధ్రప్రదేశ్ లో 46 మంది మృతి చెందినట్లు ప్రభుత్వాలు వెల్లడించాయి.. వరదల సమయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన ఉదారతను చాటుకున్నారు.. ఏపీకి, తెలంగాణకు చెరొక కోటి రూపాయల చొప్పున ప్రకటించారు. అంతేకాకుండా.. ఏపీలో వరదలో చిక్కుకున్న 400 పంచాయతీలకు? 4కోట్ల విరాళం ప్రకటించారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

గురువారం, సెప్టెంబరు 12, 2024


## వైద్యుల సమ్మెకు పరిష్కారమెప్పుడు

కోల్‌కతా ఘటనలో జూనియర్ వైద్యుల కోణం లోనూ, ప్రజల కోణంలోనూ చూస్తే, తమ తోటి స్టాఫ్ అయినా ఒక వైద్యురాలు అత్యంత వేదనాభరితంగా, నిస్సహాయ స్థితిలో లైంగిక దాడికి గురై ప్రాణాలను కోల్పోయింది. ఇది వైద్యులూ, ప్రజలూ జీర్ణం చేసుకోలేకపోతున్నారు. పోలీసుల నుండి, ప్రభుత్వం నుండి మానవత్వంతో కూడిన స్పందన రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొన్ని ప్రయత్నాలు జరగడం జూనియర్ వైద్యులకూ, తీవ్రమైన దిగ్భ్రాంతిని కలిగించాయి. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాల్సింది. కానీ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయకుండా మరో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా బదిలీ చేసింది. దాంతో పాటు, బాధితురాలు ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య కథనాలు అల్లి శవ దహనం కూడా వీలైనంత వేగం చేయించేసి డబ్బు ఆశ కూడా చూపించే ప్రయత్నాలు జరిపించడం పట్ల జూనియర్ వైద్యులకు విపరీతమైన కోపం ఉంది. అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. తమ డిమాండ్లు నెరవేరే వరకు, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ' "కోల్‌కతా పోలీస్ కమిషనర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య సేవల విభాగం డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌లను తొలగించాలి" అని వారు డిమాండ్ చేశారు.మహిళలను గౌరవించే సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి.ప్రభుత్వం కోణంలో చూస్తే, వైద్యులు హాస్పిటల్‌కి చాలా అవసరం. పేదలే ప్రభుత్వాసుపత్రులకు వస్తారు. డబ్బున్న వారూ, మధ్యతరగతీ సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. జూనియర్ వైద్యుల సమ్మె హాస్పిటల్ సేవలో సమస్యలను తెచ్చి పెట్టింది. రోగులు సరైన ట్రీట్మెంట్ లేక నిస్సహాయ స్థితిలో పడిపోవడం కూడా జరుగుతుంది. ఓపిడీలలో సరైన ట్రీట్మెంట్ దొరకడం లేదు. ఈ కారణాలన్నీ చూపిస్తూ, ప్రభుత్వం జూనియర్ వైద్యుల్నీ, మెడికల్ ట్రైనీలనూ వెంటనే తమ పనుల్లో చేరమని అభ్యర్థిస్తోంది. ఇక ప్రభుత్వం తరఫున వాదన ఏమిటంటే, పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లింది. సీబీఐ తన పని తాను చేసుకుంటోంది. కోర్టుల ఆధ్వర్యంలో కేసు నడుస్తోంది. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల కోసం అపరాజిత చట్టాన్ని కూడా వీలైనంత తక్కువ సమయంలో తీసుకొచ్చింది. మహిళల సెక్యూరిటీ కోసం పాలనా పరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. మహిళా పోలీసుల్ని రాత్రి వేళల్లో నియమించబోతోంది.దాదాపు 7,000 మంది మూక ఆగస్టు 14 రాత్రి హాస్పిటల్ మీద పడి జూనియర్ వైద్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదంతా కూడా పాలనా యంత్రాంగం ఆశీర్వాదం లేకుండా జరుగుతుందా ? అన్న ప్రశ్న జూనియర్ వైద్యులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా వస్తోంది. అందుకే, జూనియర్ వైద్యులు సంబంధిత ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేయమని కోరుతున్నారు. అలానే, పూర్తిగా వైఫల్యం చెందిన పోలీస్ కమిషనర్‌ను కూడా తొలగించమని కోరుతున్నారు. దాంతో పాటు బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల సరైన న్యాయబద్ధమైన పరిష్కారం కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రానంతవరకు సమ్మె ఆగేది లేదని జూనియర్ వైద్యులు చెబుతున్నారు. ఈ రెండు ఇలా ఉంటే, దగ్గర్లో దుర్గా పూజా కారణంగా అతిపెద్ద మార్కెట్ మిస్ చేసుకుంటున్న వ్యాపార వర్గాలు అత్యంత ఆందోళనలో ఉన్నాయి. దుర్గా పూజ ఒక పూజ మాత్రమే కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం. ఈ వర్గం కూడా అత్యంత ఆవేదనలో ఉంది. ఈ వ్యాపారం మీద ఎన్నో వేలమంది ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. అందుకే ఈ వర్గం కూడా కోపంతో ఉంది.సుదీర్ఘ కాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా సరే, ఏ పార్టీ ఉన్నా సరే అనైతిక శక్తులు, అవినీతికర శక్తులు ఆ పార్టీలో ప్రవేశించడం, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం మనకు తెలిసిందే. నేడు బెంగాల్‌లో కూడా అదే కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకం విషయంలో విపరీతమైన అవినీతి ఇంతకుముందు చూశాం. అప్పుడైనా సరే, పాలకవర్గం జాగ్రత్త పడాల్సింది. దాంతో పాటు హాస్పిటల్లలోనూ, రోడ్లమీద పర్మనెంటు పోలీసుల నిర్వహణ తగ్గి, కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ నియామకం పెరిగింది. సివిక్ వాలంటీర్ల నియామకం పెరిగింది. వీరి జీతాలు చాలా తక్కువ. ఒక పెద్ద మెడికల్ కాలేజ్ పర్మనెంట్ పోలీసుల నిర్వహణలో ఉండడం వేరు. చూసీ చూడని కాంట్రాక్టు గార్డుల నియామకంలో, నిర్వహణలో ఉండడం వేరు. మన పాలకవర్గాలు చాలా రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితాలను అలవాటు చేసి ప్రజల్లో ప్రశ్నించే స్వభావం, నిరసించే గుణం తగ్గించేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు ప్రపంచ బ్యాంకు సలహాలతో ముందుకు నడుస్తాయి. కాబట్టి, మనం వుయ్ వాంట్ జస్టిస్ అన్నప్పుడు ఒకవైపు బాధితురాలికి సరైన న్యాయం అందాలి. మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్పిటల్‌లోనూ సెక్యూరిటీలో కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిగా తగ్గించి పర్మనెంట్ పోలీసుల చేతుల్లోకి వెళ్లాలి. అందుకోసం, పోలీసుల నియామకాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి.మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. ప్రజా వ్యతిరేక విధానాలను తొలగించి, ప్రజానుకూల విధానాలు రావాలి. అలానే, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం పెరగాలి. మహిళల పట్ల చులకన భావం, మహిళలని అవమానించే భాష వాడకం తగ్గాలి. అవతలి మహిళను గౌరవించే సంస్కృతి పెరగాలి. అందుకు నిరంతరంగా సాంస్కృతిక రంగంలో మార్పు జరగాలి. అలానే, మన సినిమాల్లో హీరోల ప్రవర్తన హీరోయిన్ పట్ల అత్యంత చులకన భావంతో ఉంటుంది. వాడే భాష కూడా అలాగే ఉంటుంది. దాన్నే బాగా ప్యాక్ చేసి ఒప్పించే తప్పుడు విలువలు అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇలాంటి సినిమాలు చూడకుండా నిరసన తెలియజేయడం కూడా రావాలి. ఇలా సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. అప్పుడే వుయ్ వాంట్ జస్టిస్ ఉద్యమానికి న్యాయం జరుగుతుంది.

## ఎత్తిపోతలకు ఎదురుచూపులు




సిరిసిల్ల : కాళేశ్వరం ఎత్తిపోతలతో మెట్ట ప్రాంతంలో పంటలకు నీళ్లు ఎప్పుడు చేరుతాయోనని అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. పథకంలో భాగంగా 9వ ప్యాకేజీలో మల్క పేట రిజర్వాయర్ నిర్మించారు. మిడ్ మానేరు నుంచి ట్రయల్‌రన్ కూడా నిర్వహించారు. ఏడాది దాటినా ప్రారంభోత్సవానికి మోక్షం లభించడం లేదు. ప్రాజెక్టుకు తెలంగాణ రైతాంగ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత సీహెచ్ రాజేశ్వర్‌రావు పేరును నామకరణం చేశారు. ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైన వాయిదాలతో నిలిచిపోయింది. ట్రయల్ రన్‌తో గత ప్రభుత్వ హయాంలోనే అన్నదాతలకు రిజర్వాయర్ చేరువవుతుందని భావించారు. సిరిసిల్ల మానేరు వాగుపై 27 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్టుకు అనుసంధానంగా జిల్లాలోని అనంతారం అన్నపూర్ణ ప్రాజెక్ట్ నిర్మించారు. మరోవైపు కోనరావుపేట మండలం మల్కపేట వద్ద రిజర్వాయర్ పూర్తి చేశారు. గతేడాది మే, జూన్‌లో మిడ్ మానేరు నుంచి ఒక టీఎంసీ నీటిని ప్రాజెక్టులోకి నింపి ట్రయల్‌రన్ నిర్వహించారు. అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో ప్రారంభోత్సం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రెండు సార్లు వాయిదా పడింది. చివరకు ప్రభుత్వం మారడం, కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు తలెత్తడం, మిడ్‌మానేరులోకి ఎత్తిపోతలు నిలిచిపోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుత వానాకాలం సీజన్‌తో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి మిడ్ మానేరులోకి నీటిని ఎత్తిపోస్తున్నారు. 27 టీఎంసీల సామర్థ్యం ఉన్న మిడ్ మానేరులో ప్రస్తుతం 17 టీఎంసీల నీరు చేరడంతోనే మిడ్ మానేరు నుంచి అనంతారం అన్నపూర్ణ ప్రాజెక్టులోకి అక్కడి నుంచి రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ వరకు నీటిని విడుదల చేశారు. దిగువన ఉన్న ఎల్ఎండీ ప్రాజెక్టుతోపాటు కాలువల ద్వారా కూడా నీటిని విడుదల చేస్తున్నారు. తోటపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టుల వరకు ఉన్న ఆయకట్టుకు నీరందిస్తున్నారు. అంతా సిద్ధం చేసినా మల్కపేట ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోయక పోవడం, ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. గోదావరి జలాల పరవళ్లతో జిల్లా కళకళలాడింది. కాళేశ్వరం ప్రాజెక్టులో ఏర్పడిన అవాంతరంతో ఆందోళనలు నెలకొన్నాయి. అనంతరం ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలు మొదలవడంతో ఇబ్బందులు ఉండవని, తాగు, సాగు నీరు గోస తీరుతుందని రైతులు, ప్రజలు భావిస్తున్నారు. గతంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని ప్రాజెక్టులకు సిరిసిల్ల మానేరు తీరం వారధిగా మారింది. సిరిసిల్ల మానేరు వాగుపై 27 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరుప్రాజెక్ట్ నీటి నిల్వతో 18 కిలోమీటర్ల మేరకు బ్యాక్ వాటర్‌తో జలకళ సంతరించుకుంది. మిడ్ మానేరు ప్రాజెక్టుకు అనుసంధానంగానే జిల్లాలో అనంతారం అన్నపూర్ణ ప్రాజెక్టును నిర్మించారు. ఆసియాలోనే అతిపెద్దదైన సర్జిపూల్ నిర్మించి అనంతగిరి ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోయడం ద్వారా రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు కాళేశ్వరం జలాలను పరుగులెత్తించారు. జిల్లా నుంచి గోదావరి జలాలు ఎత్తిపోతలతో ఇతర జిల్లాలకు తరలివెళ్తుంటే సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లోని మెట్ట ప్రాంతాల రైతులు కాళేశ్వరం 9వ ప్యాకేజీ ద్వారా కాలువల నిర్మాణం, నిజాం కాలంలో నిర్మించిన ఎగువ మానేరు ప్రాజెక్టుకు నీటి మళ్లింపుతోపాటు తొమ్మిదేళ్లుగా మూడు టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే మల్కపేట రిజర్వాయర్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

## చివరి మజిలీకి తీరని చింత!

వాంకిడి, సెప్టెంబరు 11 : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దహన సంస్కారాలకు ప్రజల ఇబ్బందులను తొలగించేం దుకు గతప్రభుత్వం ప్రతీపంచాయతీలో వైకుంఠధామం నిర్మించాలని నిర్ణయించింది. ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేస్తూ ఇందుకోసం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిర్ణయం ఘనంగా ఉన్నా క్షేత్రస్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నా రు. ఒక్కో శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.12.50లక్షలు వెచ్చించినా వీటి నిర్వహణలేక జిల్లాలో నిర్మించిన శ్మశాన వాటికలు అలంకారప్రాయంగా మారాయి. శ్మశాన వాటిక లను నిర్మించిన అధికారులు నీటిసౌకర్యం, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో వినియో గంలో లేకుండాపోయాయి. ఇదేఅదునుగా తీసుకుంటున్న ఆకతాయిలు మందుబాబులు అసాంఘిక కార్యకలాపా లకు అడ్డాగా మార్చుకుంటున్నారు. జిల్లాలో 335 పంచా యతీలు ఉండగా 334పంచాయతీల్లో వైకుంఠధామాలు నిర్మించారు. జిల్లాలో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన శ్మశానవాటికలపై పర్యవేక్షణ కరువైంది. శ్మశాన వాటికలు నిర్మించిన అధికారులు వాటి నిర్వహణను మర్చి పోయారు. శ్వశాన వాటిక చుట్టూ ప్రహరీలు, సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉన్నా నేటి వరకు నిర్మించలేదు. ఉపాధిహామీ నిధులతో వసతులు కల్పించాలని గత ప్రభుత్వం ఆదేశిం చినా పంచాయతీ అధికారుల పర్యవేక్షన లేకపోవడంతో వైకుంఠధామాల్లో పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అధ్వా నంగా మారాయి. పంచాయతీల్లో ప్రజలకు అందుబా టులో నిర్మించాల్సిన శ్మశాన వాటికలు గ్రామాల్లో, ఊరికి దూరంగా వాగుల ఒడ్డున సరైన దారులులేని ప్రాంతంలో నిర్మించారు. అనేకగ్రామాల్లో వాగుఒడ్డున నిర్మించిన వైకుంఠధామాలు వరదలకు కొట్టుకుపోయాయి. శ్మశాన వాటికలకు వెళ్లడానికి సైతం సరైనదారులు లేకపోవ డంతో అటువైపు వెళ్లడం కూడా కష్టంగా మారింది. స్థలాల ఎంపిక విషయంలోనూ అధికారులు హడావిడి చేసి నిబంధనలు పాటించలేదనే విమర్శలు ఉన్నాయి.

## వణుకుతున్న నగరాలకు ఊరట ఎప్పుడు?



ఇప్పుడు దేశంలో వర్షం హోరు తప్ప మరేదీ వినపడడం లేదు. ఉదయం, రాత్రీ అన్న తేడా లేకుండా వర్షం కురుస్తున్న చప్పుడు వినపడుతోంది. ఆకాశంలో దట్టంగా అలముకున్న మేఘాలను చూస్తే భయం వేస్తోంది. దేశమంతా చిరపుంజీగా మారిందా అన్న అనుమానం వేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతో సహా ఇవాళ అనేక నగరాలలో వర్షాల వల్ల నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. రోడ్లను దాటి, సందుగొందులను చుట్టి ఇళ్లలోకి వస్తోంది. భవనాల నేలమాళిగలలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. చెట్లు నేల కూలి నిస్సహాయంగా చూస్తున్నాయి. యమునా పరివాహక ప్రాంతాల్లో ఉన్న దిక్కుమొక్కులేని జనం ఫుట్‌పాత్‌లపైకి వచ్చి టెంట్లలో తలదాచుకుంటున్నారు. గత నెల ఢిల్లీలోని రాజేంద్రనగర్‌లో ఒక ఐఏఎస్ కోచింగ్ సంస్థ అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీలోకి నీరు ప్రవహించి ముగ్గురు విద్యార్థులుబీ ఒక పార్క్‌లో వాననీటిలో మునిగి ఒక ఏడేళ్ల బాలుడు మరణించారు. కేరళలోని వయనాడుతో ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిషా, గుజరాత్, హర్యానా, బిహార్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవాలోని అనేక ప్రాంతాల్లో ఎందరో కుండపోత వర్షాలు, పెను వరదలకు గురై మరణించారు. అనేక చోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. ఫలితంగా ఎన్నో కుటుంబాలవారు తమ ఆప్తులను కోల్పోవడం జరిగింది. విజయవాడలో గత రెండు దశాబ్దాల్లో ఏనాడూ లేనంతగా సంభవించిన వర్షాలు, వరదలు అల్లకల్లోలం సృష్టించాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే దేశంలో రాజస్థాన్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో మహిళలు తాగు నీటికోసం మైళ్ళకొద్దీ నడవాల్సిన పరిస్థితి ఇప్పటికీ ఉన్నది! దేశవ్యాప్తంగా 60 కోట్లమంది తీవ్ర నీటి ఎద్దడికి గురవుతున్నారని, స్వచ్ఛమైన నీరు లభించనందువల్ల ఏటా 2 లక్షలమంది మరణిస్తున్నారని, దేశంలో 70 శాతం నీరు కలుషితమైందని సౌత్ ఆసియా ఫోరమ్ వెల్లడించింది. యేల్ యూనివర్సిటీ 2022లో చేసిన అధ్యయనంలో కలుషితమైన తాగునీటిపై నిర్ణయించిన సూచికలో 200 దేశాల్లో భారత్ 141వ స్థానంలో ఉన్నది. (ఎక్కడ చూసినా నీరే కాని చుక్క నీరు త్రాగలేము) అని ఒకప్పుడు సముద్రం గురించి మాట్లాడుకునేవారం. ఇప్పుడు ఆ సముద్రం మన వీధుల్లోకే వచ్చింది. జగత్తు అంతా జల ప్రళయం ఏర్పడితే దేవుడు ఒక పడవను పంపించి అందర్నీ కాపాడాడని బైబిల్‌లో ఒక కథనం ఉంది. ఇప్పుడు మనం రోజూ తిరిగే రోడ్లే నదులుగా మారినప్పుడు, నీటిలో ఇరుక్కుని కొట్టుకుపోతునప్పుడు ఎందరో మానవ దేవుళ్లు కాపాడాల్సి వస్తోంది. మరో వారం రోజులు దేశమంతా ఇలాగే వర్షాలు కురుస్తాయని, ఒక చోట తగ్గినా మరో చోట వానలు ఆగవని ఢిల్లీలోని ఐఎండి అధికారులు చెబుతున్నారు. ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కనీసం 15 జిల్లాల్లో పరిస్థితి ఘోరంగా ఉన్నది జామ్‌నగర్ నగరంలో వర్షాలు కురిసిన తర్వాత వీధులన్నీ భారీ చెత్తతో నిండిపోయాయి. వాటిని తొలగించేందుకు అధికారులు రాత్రింబవళ్లు పనిచేయాల్సి వచ్చింది. కచ్ ప్రాంతంలో పరిస్థితి పునరుద్ధరించడం ప్రభుత్వానికి తలకు మించిన పని అయింది. ముఖ్యంగా వడోదరా నగరంలో ఆగస్టు 26 నుంచి 12 రోజుల పాటు వర్షాలు కురిశాయి, వరదలు ముంచెత్తాయి. అజ్వా రిజర్వాయర్ నుంచి విశ్వామిత్రి నదికి నీరు వదలడంతో అనేక లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లు మునిగిపోయాయి. అపార్ట్ మెంట్లలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. వరద నీళ్లలో మొసళ్లు కూడా దర్శనమిస్తున్నాయి! వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఎన్ని ఆహారపొట్లాలు సరఫరా చేసినా సరిపోవడం లేదు. మృత్యుభయంతో వణికిపోతున్న ప్రజలు బీజేపీ నేతలు కనపడితే మండిపడుతున్నారు. విజయవాడలో చంద్రబాబునాయుడు, ఇతర నేతలు ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంటే గుజరాత్‌లో నేతలు కనీసం ప్రజల వద్దకు వెళ్లేందుకు సాహసించలేకపోతున్నారు. నిజానికి నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయిన తొలి రోజుల్లో ఎండిపోయిన సబర్మతీ నదీతలంపై పిల్లలు క్రికెట్ ఆడుతుంటే చూశారు. ఎక్కడికక్కడ ఆక్రమణలు జరగడం, పారిశ్రామిక కాలుష్య పదార్థాలు వదలడంతో అసలు ఆ నది అనేదే ఒకటున్నదన్న విషయం జనం మరిచిపోయారు. సర్దార్ సరోవర్ ఆనకట్ట ఎత్తు పెంచడం ద్వారా నీటి నిల్వను పెంచి కాలువల ద్వారా సబర్మతీ నదిలోకి నీరు మళ్లించారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలకు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సబర్మతీ నది కోసమే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒకవైపు పాదచారులు, సైక్లిస్టులు వెళ్లేందుకు రహదారులు ఏర్పరిచారు. మరో వైపు విద్యాసంస్థలు, విహార స్థలాలు, వాణిజ్య సముదాయాలను నిర్మించారు. మరి ఇవే నిర్మాణ కార్యక్రమాలను వడోదరాలో ఎందుకు ఆయన చేపట్టలేకపోయారు? తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విశృంఖలమైన పట్టణ అభివృద్ధి, అస్తవ్యస్తమైన డ్రైనేజి వ్యవస్థ కారణంగానే ఈ వరదలు సంభవించాయని గాంధీనగర్ లోని ఐఐటీ పరిశోధకులు తేల్చారు. మరి స్మార్ట్ సిటీల గురించి ప్రచారం చేసిన మోదీ తాను ముఖ్యమంత్రిగా ఉన్న 13 ఏళ్లలో స్వంత రాష్ట్రంలో నగరాలను ప్రజావసరాలకు తగ్గట్లుగా ఎందుకు తీర్చిదిద్దలేకపోయారు? మోదీ ప్రధాని అయ్యాక గంగానది ప్రక్షాళనకోసం నమామి గంగే ప్రాజెక్టును ప్రారంభించారు. కాని హరిద్వార్‌తో సహా చాలా చోట్ల ఇంకా ఘాట్‌ల వద్ద చెత్తాచెదారం పేరుకుని ఉన్నది. కాన్పూర్‌లో గంగానదిలో దురాక్రమణలు జరగడం, ప్రక్షాళన సరిగా లేకపోవడంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు స్మార్ట్ సిటీ అంటే ఏమిటి? రహదారులు, భవనాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు, మెట్రో రైలు మార్గాలు నిర్మించడమా? హైదరాబాద్‌లో జరిగినట్లు రియల్ ఎస్టేట్, కాంట్రాక్టర్ల స్వార్థాలకు అప్పజెప్పడమా? నదులను, చెరువులను నాశనం చేయడమా? పర్యావరణాన్ని కాలరాయడమా? మన సహజవనరులు, మన మానవవనరులు, మన చారిత్రక వారసత్వ సంపదను దృష్టిలో ఉంచుకోకుండా పైకి కళ్లకు జిగేలుమనిపించే ఎన్ని అందమైన నగరాలను నిర్మించినా అవి ఆధునిక సమాధులుగా మారతాయే కాని జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించలేవు. మరే దేశంలోనైనా కొల్లేరు వంటి సరస్సు ఉంటే గొప్ప పక్షుల అధ్యయన కేంద్రంగా, పర్యాటన స్థలంగా అభివృద్ధి చేసి ఉపాధి కల్పించేవారని ప్రముఖ పర్యావరణవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత తల్లావఝుల పతంజలి శాస్త్రి రాశారు. ఆ కొల్లేరు దురాక్రమణల దుష్ఫలితాలు కూడా ఈ వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. మోదీ ప్రధాని అయ్యాక కొత్త విద్యుత్ చట్టాలను ప్రవేశపెట్టారు. అయితే అన్ని రాష్ట్రాల్లో నదులు, చెరువుల భూములను దురాక్రమించే వారి ఆటకట్టించేందుకు కేంద్ర స్థాయిలో ఒక చట్టాన్ని ఎందుకు తీసుకురాలేకపోయారు? అటువంటి చట్టాన్ని ఒకదాన్ని ప్రవేశపెట్టి ఉన్నట్టయితే ఇవాళ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా అన్న సంస్థను రంగంలోకి దించాల్సిన అవసరం ఉండేది కాదు. నాడు ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు కాంగ్రెస్ విధానాలు నిర్దేశించిన ప్రకారమే భూసంస్కరణలను అమలు చేశారు. దీని ఫలితంగా పీవీకి పదవీ ముప్పు ఏర్పడింది. అయితే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆయనను పదవి కోల్పోకుండా కాపాడలేకపోయారు. ఇవాళ కొందరు కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వద్దకు వెళ్లి హైడ్రాపై మొరపెట్టుకున్నా వారు పట్టించుకోకుండా రేవంత్‌నే బలపరచడం, ఆయన వివరణతో ఏకీభవించడం ఒక కీలక పరిణామం. 'మూసీ నది ఒడ్డున నిలబడి చూస్తుంటే కోటలు, గోడలు, బురుజులు, ఒక పక్క బేగం బజారు, చక్కటి చెట్లు, ఎంతో మనోజ్ఞమైన దృశ్యాలు. నదిలో పలువురు స్నానం చేస్తున్నారు. చెలమలు త్రవ్వి నీరు తీసుకుని వెళుతున్నారు. మీర్ ఆలం చెరువు ఎంతో విశాలంగా ఆకట్టుకుంటోంది..' అని 1860లో నైజాం రాజ్యంలో పనిచేసిన మెడోస్ టైలర్ తన ఆత్మకథలో రాశారు. (ప్రముఖ జర్నలిస్టు జి. కృష్ణ ఈ ఆత్మకథను తెలుగులో అనువదించారు). 1908లో మూసీకి పెద్ద ఎత్తున వరదలు వచ్చి నగరం బాగా దెబ్బతిన్నది. అఫ్జల్‌గంజ్ లోనే 11 అడుగుల ఎత్తుకు నీరు చేరుకుంది. దీనితో నిజాం ఒక ట్రస్టు నేర్పాటు చేసి, ప్రముఖ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఉపయోగించుకున్నారు. ఆ తర్వాతే ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లను నిర్మించారు. వీటి వల్ల నగరానికి తాగునీరు పుష్కలంగా లభించేది. 'హైదరాబాద్‌ను ప్రతి ముఖ్యమంత్రీ ఏదో రకంగా తన ముద్ర పడేలా అభివృద్ధి పరిచారు. మరి మీ బ్రాండ్ ఏమి చూపించబోతున్నారు..?' అని ఇటీవల ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అడిగాను. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధిపరుస్తానని ఆయన చెప్పారు. అది నిజంగా జరిగినప్పుడే మెడోస్ టైలర్ తన ఆత్మకథలో వర్ణించినట్లు మూసీనదికి పూర్వవైభవం లభిస్తుంది.

## ఐలమ్మ వర్ధంతి సభ వేదికగా కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గ పోరు

**కొత్తగూడెం :** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రజక సంఘ నాయకులు ప్రదర్శనగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహం వద్దకు తీసుకొని వెళ్తున్న క్రమంలో ఓ వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. దీంతో మరో వర్గం వారు ఎమ్మెల్యే




ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి వస్తే గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకువెళ్లడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాలు వాగ్వివాదానికి దిగాయి, ఇరు వర్గాల మధ్య తోపులాట సైతం చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే ఆ కార్యక్రమానికి రాకుండానే ఓవర్గం వారు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అప్పటికి ఇరువర్గాల మధ్య వాగ్వివాదం కొనసాగుతూనే ఉంటాడటతో ఎమ్మెల్యే కలగజేసుకొని నచ్చ చెప్పడంతో ఇరువర్గాలు శాంతించాయి..

## పునరుద్ధరణ పనులు వేగవంతం : మంత్రి తుమ్మల



**ఖమ్మం :** భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, పునరుద్ధరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవలి విపత్తు వల్ల అన్ని శాఖలు కలిపి రూ. 729.68 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సమీక్షలో శాఖల వారిగా శాశ్వత పునరుద్ధరణ, తాత్కాలిక మరమ్మత్తులకు అయ్యే ఖర్చుపై మంత్రి సమీక్షించారు.యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు మరుసటిరోజే చేపట్టినట్టు, వ్యవసాయ విద్యుత్ పునరుద్ధరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్డు, కల్వర్టు ల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంట నష్టం సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరుల మరమ్మత్తుల్లో వేగం పెంచాలన్నారు. ముంపు ప్రాంతాల వారికి త్రాగునీటి సరఫరా చేపట్టినట్లు ఆయన అన్నారు. అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి, ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం వారి వారి ఖాతాల్లో జమకు చర్యలు చేపట్టామన్నారు. పంట నష్టం సర్వే పూర్తి కాగానే, రైతుల ఖాతాల్లో ఎకరాకు 10 వేల చొప్పున జమచేస్తామన్నారు. నష్టపోయిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.

## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ



**భద్రాచలం:** ఎగువన శ్రీరామ్ సాగర్ బ్యారేజి నుండి వదిలిన వరదనీరు దిగువకు విడుదల చేయడంతో భద్రాచలం దగ్గర గోదావరి లో నీటి మట్టం పెరిగింది. మంగళవారం సాయంత్రానికి 48 అడుగులకు చెరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పట్టణంలో బ్యాక్ వాటర్ ను ఎప్పటికప్పుడు భారీ మోటార్ల ద్వారా స్లూయిజ్ ల వద్ద గోదావరి లోకి పంపింగ్ చేస్తున్నారు. వరద నీరు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎవ్వరూ కూడా వాగులు,వంకలు గోదావరి పరివాహక ప్రాంతాల్లో కి వెళ్లరాదని సూచించారు. చర్ల మండలం లోని తాలిపేరు ప్రాజెక్టు కు తగ్గిన వరద నీరు.ప్రాజెక్టు 25 గేట్లను ఎత్తి 40 వేల క్యూసెక్కుల వరదనీరు దిగువకు విడుదల చేశారు. గోదావరి వరద 50 అడుగులకు చేరినట్లయితే భద్రాచలం నుండి దుమ్ముగూడెం చర్ల మండలాలకు రాకపోకలు నిలిచిపోతాయి.తురుబాక వద్ద గోదావరి ప్రధాన రహదారి పైకి వచ్చి చేరితే రాకపోకలు నిలిచిపోతాయి. ఆంధ్రా కూనవరం చింతూరు మండలాలకు కూడా రాకపోకలు నిలిచిపోయాయి. .గణేష్ ఉత్సవాలు ముగుస్తున్న సందర్భంగా పూజలు అందుకున్న గణనాదులు భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కు తరలిరానున్న నేపథ్యంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని,మూడు లాంచీలు,ఆరు క్రేన్లు,గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు అని కలెక్టర్ తెలిపారు.

# బీసీల గణన దిశగా అడుగులు




**హైదరాబాద్ :** దేశంలో బీసీ జనాభా ఎక్కువ. కేంద్రంలో అయినా, రాష్ట్రాల్లో అయినా పార్టీల గెలుపు ఓటముల్లో బీసీలే కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే రిజర్వేషన్ల విషయంలో మాత్రం వెనుకబడుతున్నారు. దీంతో ఇది రాజకీయ అంశంగా మారింది. ఈ క్రమంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే దేశంలో కొన్ని రాష్ట్రాల్లో బీసీ జనగణన చేపట్టారు. ఇక లోక్‌సభ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ.. తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీ గణన చేపడతామని హామీ ఇచ్చింది. అయితే బీసీ కుల గణనపై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మాత్రం మౌనం వహిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా బీసీ కుల గణన చేపట్టడం లేదు. బిహార్, హరియాణా, ఆంధ్రప్రదేశ్‌లో బీసీ గణన చేపట్టారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తాము అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. అయితే 2019లోనే బీసీ సంఘం నేత ఎర్ర సత్యనారాయణ బీసీ కులగణన చేపట్టాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం మూడు నెలల్లో బీసీ కులగణన చేసి నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీ గణనకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తరఫు న్యాయవాది, అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. దీంతో తాజా ఉత్తర్వులు ఇచ్చి.. పిటిషన్‌పై కోర్టు విచారణను ముగించింది.భారతదేశంలో కులాల ప్రస్తావన నేటిది కాదు.. చాలా ఏళ్లుగా భారత దేశంలో బలంగా నాటుకుపోయాయి. దేశంలో ఉన్న జనాభాలో సగానికిపైగా కులం ఆధారంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారు. బాధితులకు ఉపశమనం కలిగించేలా రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో పొందుపర్చారు. అందులో భాగంగానే మొదటగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించారు. అనంతరం వెనుకబడిన తరగతులకు, ఈ మధ్యకాలంలో అగ్రకుల పేదలకు సైతం రిజర్వేషన్లు అందుతున్నాయి. ఎవరి కుల దామాస ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామిక సామాజిక న్యాయమని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన.దేశవ్యాప్తంగా బీసీల జనాభా 70 కోట్లకు పైమాటే ఉండగా మొత్తం జనాభాలో ఇది 56% పైగానే ఉంటుందని అంచనా. అయితే ఇప్పటికీ మన దేశం 90 సంవత్సరాల నాటి లెక్కల ఆధారంగానే రిజర్వేషన్లను కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. కులాల లెక్కలతోనే బీసీల అసలు జనాభా తెలిసే అవకాశం ఉంటుంది. అందుకే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ వస్తుంది. పదేళ్లకోసారి జనాభాను లెక్కిస్తున్నా అందులో స్పష్టమైన సమాచారాన్ని సేకరించడం లేదు. అందుకే ఇప్పటికైనా కులగణన చేపట్టి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డ బీసీ కులాల ప్రజలకు న్యాయం చేయాలని బీసీలు కోరుతున్నారు.

## తెలంగాణలో 4090కి పెరిగిన మెడికల్ సీట్లు

**హైదరాబాద్ :** తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. కాలేజీలకు అనుమతిపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ లేఖ పంపించింది. మంజూరైన నాలుగు కాలేజీలలో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, తెలంగాణలో మరో 200 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్అనుమతి రావడం తెలిసిందే. కేంద్రం తాజా నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సీట్లతో కలుసుకుని తెలంగాణలో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4090 కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులు, ఇక్కడ అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా తాము అనుమతులు ఇవ్వలేమని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. కొత్త కాలేజీల మంజూరు కోసం చేయాల్సిన ఏర్పాట్లకు అవసరమైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. గతంలో నేషనల్ మెడికల్ కమిషన్ చూపించి లోపాలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఆ అప్పీల్ కారణంగా గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ పర్మిషన్ ఇచ్చింది. మిగిలిన 4 కాలేజీలకు పర్మిషన్ మాత్రం రాలేదు. దాంతో మిగతా 4 కాలేజీలకు అనుమతులపై తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఎప్పటికప్పుడూ మానిటర్ చేశారు. మహేశ్వరం, కుత్బుల్లాపూర్, యాదాద్రి, మెదక్ మెడికల్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ నాలుగు మెడికల్ కాలేజీల్లోని ఖాళీలను నింపి, ఆ తర్వాతే మిగిలిన కాలేజీల్లోకి సిబ్బందిని బదిలీ చేసింది ప్రభుత్వం. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు



అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. మెడికల్ కాలేజీతో పాటు అక్కడి హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఆఫీసర్లు, డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది.కొత్తగా మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల ఏర్పాటు కోసం సకాలంలో అవసరమైన నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, అడిషనల్ డీఎంఈ, ఇతర ఉన్నతాధికారులను మంత్రి దామోదర అభినందించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను డెవలప్ చేసి, ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యపీఏసీ ఫైట్



**హైదరాబాద్ :** తెలంగాణలో హాట్ టాపిక్.. పీఏసీ చైర్మన్ అంశం. అవును.. నిన్నటి నుంచి పీఏసీ చైర్మన్ పదవిపై రాజకీయ రగడ కంటిన్యూ అవుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం నైతికమా? అనైతికమా? టెక్నికల్ టర్మ్స్ ఏం చెబుతున్నాయి? పబ్లిక్ అకౌంట్స్ కమిటీ.. సింపుల్‌గా ఖంఅ.. ఈ కమిటీకి చైర్మన్‌గా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమిస్తూ అసెంబ్లీ సెక్రటరీ బులెటిన్ రిలీజ్ చేశారు. నిజానికి అసెంబ్లీ రూల్స్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు సభ్యులను ఖంఅకి ఎన్నుకోవాల్సి ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ముగ్గురు సభ్యులను ఎన్నుకుంది. వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అరికెపూడి గాంధీని ఎన్నుకుంది. అయితే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో. ఇదేక్కడి న్యాయం అని ప్రశ్నిస్తోంది బీఆర్ఎస్.. ఇది సభా సంప్రదాయాలు, సభా మర్యాదలు, సభా నియమావళిని పట్టించుకోనట్టే అంటూ అంతెత్తు ఎగిరిపడుతోంది.నిజానికి పీఏసీ చైర్మన్ పదవిని ప్రధాన ప్రతిపక్షానికి ఇస్తారు. కానీ ఇప్పుడు టెక్నికల్‌గా అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే. ఆయనపై అనర్హత వేటు వేయాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరింది బీఆర్ఎస్ పార్టీ.. కాబట్టి.. ఆయన పేరుకు కాంగ్రెస్‌లో ఉన్నా.. ఆయన బీఆర్ఎస్‌కు చెందిన సభ్యుడే.. అందుకే ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తికే ఇచ్చాం కదా అని చెప్పకనే చెబుతోంది కాంగ్రెస్ పార్టీ.. నిజానికి ఇది బీఆర్ఎస్‌కు మాస్టర్ స్ట్రోక్.. నిజానికి బీఆర్ఎస్ హరీష్‌రావు పేరును సలహా చేసింది. అయితే వ్యూహాత్మకంగా గాంధీ పేరును తెరపైకి తీసుకొచ్చి ఆయనకు పదవిని కట్టబెట్టింది.అయితే తనకిచ్చిన పీఏసీ చైర్మన్‌గా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాననంటున్నారు ఆరికెపూడి గాంధీ.. ప్రస్తుతం తాను ప్రతిపక్ష పార్టీలోనే ఉన్నాను కాబట్టి.. పీఏసీ పదవి ఇచ్చారని చెబుతున్నారు. అంతేకాదు అనర్హత వేటుపై కూడా ఆయన స్పందించారు. కోర్టు నిర్ణయం ఏదైనా తాను గౌరవిస్తానని చెబుతున్నారు. అయితే ఈ విషయంలో నిజంగా బీఆర్ఎస్‌కు విమర్శించే హక్కు ఉందా? ఈ క్వశ్చన్‌కి ఆన్సర్ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఇలాంటి సంస్కృతిని స్టార్ట్ చేసింది బీఆర్ఎస్ పార్టీనే కాబట్టి. 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నేతలకు పీఏసీ పదవిని ఇవ్వలేదు కనీసం కోరినా పట్టించుకోలేదు. అప్పుడు బీఆర్ఎస్‌కు మిత్రపక్షంగా ఉన్న మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకే పీఏసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఇదేక్కడి న్యాయమని ప్రశ్నిస్తే.. అసలు కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్ష హోదానే లేదని వాదించింది బీఆర్ఎస్.. ఆ తర్వాత కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకుంది. మరి ఇప్పుడేమో కాంగ్రెస్ అన్యాయం చేసిందంటూ నెత్తి నోరు బాదుకుంటుంది. అసలు ఈ ట్రెండ్‌ను సెట్ చేసింది మీరే కదా అనే విషయాన్ని మర్చిపోతే ఎలా అంటున్నారు కాంగ్రెస్ నేతలు.తప్పును తప్పు అని చెప్పడానికి ఓ అర్హత ఉండాలి.. మనం ఏ తప్పు చేయనివారమై ఉండాలి. అప్పుడే మనకు అడిగే హక్కు ఉంటుంది. దబాయించేందుకు అధికారం ఉంటుంది. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ ఆ పరిస్థితిలో లేదు.. బీఆర్ఎస్ ఒక మాట మాట్లాడితే.. కాంగ్రెస్ నేతలు వంద మాట్లాడుతున్నారు. ఆ రోజు మీరు చేసినప్పుడు రైట్ అయినప్పుడు. ఈ రోజు రాంగ్ ఎలా అవుతుంది అని నిలదీస్తున్నారు. టెక్నికల్‌గా మేము చేసింది తప్పు కాదు.రాజ్యాంగం ప్రకారమే నడుచుకున్నామన్న లాజిక్‌ను అయితే తెరపైకి తీసుకొస్తున్నారు కాంగ్రెస్ నేతలు..

## ఏపీ పోలీసులకి కేంద్ర పురస్కారం




**న్యూఢిల్లీ :** సిఐడి విభాగాదిపతి అయ్యన్నార్, కేజీవి సరిత కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పురస్కరణ అందుకున్నారు.. . ఆన్లైన్లో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణలో అత్యుత్తమ పనీతిరు కనబరిచినందుకు గాను ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగానికి కేంద్ర ప్రభుత్వం పరిష్కారాన్ని ప్రకటించింది. విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పురస్కరణ అందుకుంటున్న సిఐడి విభాగాదిపతి అయ్యన్నార్, వేడి మహిళ సంరక్షణ విభాగం ఎస్పీ కేజీవి సరిత ఈ పురస్కారాన్ని అందుకున్నారు...ఇండియన్ సైబర్ కో ఆర్టినేషన్ సెంటర్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్టిఫికెట్ ఆఫ్ రికగ్నిషన్ ను అందజేశారు.

## ఒక్క మిస్డ్ కాల్ తో బీజేపీ సభ్యత్వం

**హైదరాబాద్ :** ఒక్క మిస్డ్ కాల్ తో భారతీయ జనతాపార్టీ, అనుబంధ సంస్థలలో సభ్యత్వం పొందవచ్చునని పార్టీ రాష్ట్ర కార్యనిర్యాహక కార్యదర్శి చంద్రశేఖర్ జీ తెలిపారు. మలక్ పేట నియోజకవర్గం శాలివాహన నగర్ ఎస్ బీఐ కాలనీ కమ్యూనిటీ హాలులో భాగ్యనగర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బీజేపీ సభ్యత్వ నమోదు కోసం టోల్ ఫ్రీ నంబర్ 18002662020 కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే సభ్యత్వ నమోదు జరిగిపోతుందన్నారు. “ఘరఘర్, గావ్ గావ్” నినాదంతో కార్యకర్తలు ముందుకు సాగి పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపు నిచ్చారు.తెలంగాణలోరామరాజ్యం స్థాపన కోసం నడుం బిగించి పోరాడాలన్నారు.ఏ స్వార్థం లేకుండా పోరాడిన వాళ్లే నిజమైన బీజేపీ కార్యకర్తలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి.నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ. కార్పొరేటర్లు కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి,.భాగ్యలక్ష్మి, గజాఆనంద్ గౌడ్,కొత్త కాపు రవీందర్ రెడ్డి, వీరేందే బాబు,సహదేవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,నరసింహ,గోపి,హరి గౌడ్,మంజుల రెడ్డి,రమణ సింగ్,భారత్,దీనిష్ గౌలికర్, ఆశిష్ బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళా మోచ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ దగ్ధం..డ్రైవర్ క్షేమం




**ఖమ్మం :** రఘునాథపాలెం మండలం మంచుకొండ వద్ద లారీ దగ్ధం అయింది. ఖమ్మం నుండి గొల్లచర్ల ఎరువుల లోడ్ తో వెళ్తున్న లారీ లో ఒక్కసారిగా మంటలు రేగాయి. ఇంజన్ నుంచి మంటలు రావడం గమనించిన డ్రైవర్ లారీని ఆపడంతో ప్రమాదం తప్పిందిజ మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నం చేసారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనలో లారీ పాక్షికంగా దగ్ధమైంది.

## దగ్గు మందు స్వాధీనం



**రంగారెడ్డి :** కూకట్పల్లి ప్రశాంత్ నగర్ లో అనుమతులు లేకుండా దగ్గుమందు (కాఫ్ సిరప్) తయారు చేస్తున్న అఖిల్ లైఫ్ సైన్సెస్ అనే ఫార్మా కంపెనీ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేసారు. కంపనీలో 65 వేల రూపాయల విలువైన 635 దగ్గుమందు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కూకట్పల్లిలో తయారు చేసి బెంగుళూరులోనీ గామి ఫార్మాస్యూటికల్ కంపనీ పేరుతో నిందితులు మార్కెటింగ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉండే ఇటువంటి ఔషధాలు వినియోగించవద్దని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సూచించారు.

## డీసీఎం బోల్తా..ఏడుగురు మృతి





**కాకినాడ :** దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు చిలకా వారి పాకల వద్ద దారుణం జరిగింది. జీడిగింజలు లోడుతో వెళ్తున్న డిసిమ్ లారీ బోల్తా పడడంతో ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుండి జీడిగింజల లోడుతో నిడదవోలు మండలం తాడిమల్ల వెళుతూ వుండగా చిన్నయగూడెం శివారు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. వ్యాన్ లో పదకొండు మంది వుండగా జీడీ గింజల బస్తాల కింద చిక్కుకుని ఊపిరాడక ఏడుగురు మృతి చెందారు. .నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు సహాయంతో బస్తాల కింద చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాద సమయంలో లారీలో పదకొండు మంది ప్రయాణిస్తున్నారు. వెనుక ఎనిమిది మంది క్యాబిన్లో ఐదుగురు వున్నారు.ప్రమాదంలో మృతి చెందిన జట్టు కార్మికులు మృతులు వీరేసమిశ్రగూడెం మండలం తాడిమళ్లకు చెందిన దేవాబత్తుల బూరయ్య (40), తమ్మిరెడ్డి సత్యనారాయణ (45), పి.చినముసలయ్య (35), కత్తవ కృష్ణ (40), కత్తవ సత్తిపండు (40), తాడి కృష్ణ (45), నిడదవోలు మండలం కాటకోటేశ్వరానికి చెందిన బొక్కా ప్రసాద్ ఈ ఘటనలో మృతి చెందారు...

## డివైడర్ ను ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు..15 మంది ప్రయాణికులకు గాయాలునలుగురికి తీవ్ర గాయాలు





**ఏలూరు:**ఏలూరు సమీపంలో ఆశ్రమం ఆసుపత్రి దగ్గర డివైడర్ను శ్రీ సాయి బాలాజీ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొంది. బస్సు హైదరాబాద్ నుంచి ఒడిస్సా వెళ్తూ ప్రమాదానికి గురైంది . ఘటనలో 15 మందికి గాయాలు కాగా, మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఏలూరు జాతీయ రహదారి పోలీస్ మొబైల్ పెట్రోల్ టీమ్, 108 వాహనాల్లో ఏలూరు జనరల్ ఆసుపత్రి, , ఆశ్రమ్ హాస్పిటల్ కు తరలించారు. ప్రయాణికులు అంతా ఒడిస్సాకు చెందిన వారేనని సమాచారం

## శ్రీశైలంలో విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే బుడ్డా



**శ్రీశైలం:**విజయవాడ వరద బాధితుల సహాయార్థ కోసం బిక్షాటన చేస్తూ విరాళాలను శ్రీశైలం నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సేకరించారు.విజయవాడలో అకాల వర్షాలకు అక్కడ ఉన్నటువంటి కాలనీలు మొత్తం వరద,బురద మయం అయ్యాయని అన్నారు. వారు పడుతున్న కష్టాలు,బాధలను చూసి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ వయసులో కూడా ఉదయం రాత్రి తేడా లేకుండా స్వయంగా చంద్రబాబే వెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ వరద బాధితులకు అండగా నిలుస్తున్నాడని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. విరాళాలు ఇచ్చేందుకు శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారని కొండ ప్రాంతంలో నివసిస్తున్న చెంచులు, పోలీస్ డిపార్ట్మెంట్ సైతం విరాళాలు ఇచ్చేటందుకు ముందుకు రావడం సంతోషకరంగా ఉంది.

## పెనమలూరులో ఎమ్మెల్యే బోడె, కలెక్టర్ బాలాజీ పర్యటన



**పెనమలూరు:**జిల్లాకి సంబంధించిన వరద నష్టం పై కేంద్ర కమిటీ కి నివేదిక ఇవ్వడానికి ముంపు గ్రామాలను పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాలాజీ పర్యటించారు. ఈ క్రమంలో వరద బాధితులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ వరద ప్రభావానికి జిల్లాలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. వ్యవసాయంతో సహా అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి జరిగిన నష్టాన్ని కేంద్ర కమిటీకి నివేదిక సమర్పిస్తామని అన్నారు.

# అయోమయంలో ఇద్దరు ఎమ్మెల్యేలు



**విశాఖపట్టణం,:**విశాఖ ఏజెన్సీలో వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఇద్దరు దిక్కులేక బిక్కుబిక్కు మంటున్నారని ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, ఉమ్మడి జిల్లాలో సైతం సరైన మార్గనిర్దేశం చేసే లీడర్ కనిపించకపోవడంతో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు విలవిలలాడుతున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచినా సరే ప్రజలకు ఏ పని చేయాలో, ఆ పనిని అధికారులతో చేయించుకోవడంపై అవగాహన లేక అయోమయంలో ఉన్నారు. వీరిలో ఒకరు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మరొకరు అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం.వీరిద్దరు ఎమ్మెల్యేలుగా తొలిసారి ఎన్నికయ్యారు. రాజకీయాల్లో చాలాకాలం నుంచి ఉన్నప్పటికీ, శాసన సభ్యులుగా పని చేసే అవకాశం రాలేదు. అయితే జిల్లా వ్యాప్తంగా వైసీపీ తుడిచిపెట్టుకుపోయినా, ఏజెన్సీలోని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం మంచి మెజార్టీతో గెలిచారు. ఐతే వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో ఈ ఇద్దరిని ప్రభుత్వంలో పట్టించుకున్న వారే లేకపోయారు. ఇక ప్రతిపక్షంగా పోరాడదామన్నా పరిమిత వనరులతో ముందుకు వెళ్లలేకపోతున్నారని చెబుతున్నారు. పాడేరు, అరకులో కూటమి అభ్యర్థులు ఓటమి పాలైనా నియోజకవర్గంలో పెత్తనం చలాయిస్తుండటంతో ఎమ్మెల్యేలుగా వారిని అడ్డుకోవడం సవాల్గా మారిందంటున్నారుపాడేరు ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా, ఎమ్మెల్యేగా తొలిసారే ఎన్నికయ్యారు. ఫలితాలు వచ్చిన దాదాపు మూడు నెలలు అవుతున్నా ఈయన అసలు బయటకు రాలేకపోతున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలతో బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు చురుగ్గా తిరుగుతున్న విశ్వేశ్వరరాజుకు పార్టీ పరంగా ఎలాంటి అండదండలు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ప్రజా సమస్యలపై పోరాడలేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీపరంగా విశ్వేశ్వరరాజుకు పెద్దగా సమాచారం ఇస్తున్నట్లు కనిపించడం లేదంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా కార్యకలాపాల్లో ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజుకు పార్టీ నుంచి పిలుపు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ఆయన కూడా ఉన్నామంటే ఉన్నానన్నట్లు తూతూ మంత్రంగా గడిపేస్తున్నారంటున్నారు.ఇక అరకు ఎమ్మెల్యే మత్స్య లింగందీ ఇదే విధమైన స్టోరీ.. ఈయనకు పార్టీ కార్యక్రమాలపై పెద్దగా సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కూటమి నేతల నుంచి ఎమ్మెల్యే గట్టి సవాల్ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పరంగా ఎమ్మెల్యేకు పెద్దపీట వేయాల్సి వున్నా, కూటమి నేతల డామినేషన్తో మత్స్యలింగంను ఏ కార్యక్రమానికి పిలవడం లేదంటున్నారు. దీంతో ఎమ్మెల్యేలుగా తమ ఉనికి చాటుకోవడమే ఈ ఇద్దరికీ చాలెంజింగ్గా మారింది. మరోవైపు టీడీపీకి చెందిన గిడ్డి ఈశ్వరి పాడేరులోను? దున్నుదొర అరుకులోనూ దూసుకుపోతుండటం ఎమ్మెల్యేలను కలవరానికి గురిచేస్తోందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా ఆ సంతోషం దక్కడం లేదని తమ అనుచరుల వద్ద వాపోతున్నారట ఇద్దరు గిరిజన ఎమ్మెల్యేలు.

# జిల్లాల్లో ఆ ఇద్దరే

**విజయవాడ,:**విపక్షం వైసీపీపై వస్తున్న విమర్శలకు.. కీలక వరదల సమయంలో తమను తాము డిఫెన్స్ చేసుకునేం దుకు.. వైసీపీ తరపున కేవలం ఇద్దరంటే ఇద్దరు నాయకులు మాత్రమే మాట్లాడుతున్నారు. వారిద్దరూ మాజీ మంత్రులే. ఒకరు పేర్ని నాని, మరొకరు అంబటి రాంబాబు. వీరిద్దరు మినహా మిగిలిన వారు ఎవరూ కూడా మీడియా ముందుకు రావడం లేదు. డిఫెన్స్ కూడా చేసుకోవడం లేదు. ఎవరికి వారు మౌనంగానే ఉండిపోతున్నారు. మరి దీని వెనుక రీజనేంటి? అనేది ఆసక్తిగా మారింది.వాస్తవానికి వైసీపీకి విజయవాడలోనే ఫైర్ బ్రాండ్ నాయకుడు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు వంటివారు ఉన్నారు. కీలకమైన వరదల సమయంలో వారు మాట్లాడొచ్చు. కానీ, వారిద్దరూ ఎక్కడా కనిపించ దం లేదు. ఇక, మిగిలిన నాయకులు రోజా, కొడాలి నాని.. వంటివారు కూడా మౌనంగానే ఉండిపోతున్నారు. పోనీ. పరిస్థితి ప్రశాంతంగా ఉందా? అంటే.. అదీ లేదు. అధికార పార్టీ నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. మరి ఈ సమయంలో వారు ఏం చేస్తున్నారనేది ప్రశ్న.తాజాగా వైసీపీ అంతర్గత సమాచారం ప్రకారం.. మాజీ సీఎం జగన్ అందరికీ ఫ్రీహ్యాండ్ ఇచ్చారని తెలిసింది. అంటే అందరూ మీడియా ముందుకు వచ్చి ప్రస్తుత పరిస్థితిపై వ్యాఖ్యానించాలని.. పార్టీకి ఎదుర వుతున్న ఇబ్బందులు తగ్గించాలని కూడా పేర్కొన్నారట. కానీ, కేవలం అంబటి, నానిలు మాత్రమే మీడియా ముందుకు వస్తున్నారు. మిగిలిన వారు మాత్రం తమపై ఉన్న కేసులు.. లేదా..



నియోజకవర్గాల్లో బలమైన కూటమి కేడర్ కారణం.. వెనక్కి తగ్గుతున్నారని తెలుస్తోంది.అంటే ఒక రకంగా నాయకులు భయపడుతున్నారనేది వాస్తవం. ఇప్పటికే తమపై కేసులు ఉన్న నేప థ్యంలో తాము ఇప్పుడు నోరు తెరిస్తే.. ఏదో ఒక కేసు పెట్టి ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంటుందని ఒకవైపు ఆలోచనగా ఉంటే.. మరోవైపు నాయకులకు ఏం జరిగినా.. పార్టీ అధిష్టానం సైలెంట్గా ఉంటున్న విషయాన్ని కూడా నాయకులు పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమకెందుకు బురద అంటించుకోవడం అనే ధోరణిలోనే నాయకులు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ కారణంగానే వైసీపీలో జోష్ కనిపించడం లేదని తెలుస్తోంది.

# వైసీపీకి దూరమవుతున్న కాపులు



**తిరుపతి,** :సామాజిక వర్గాల పరంగా కాపుల ప్రభావం తాజా ఎన్నికల్లో బాగానే కనిపించింది. బాగా అనే కంటే.. కూడా ఇంకా బాగా పనిచేసిందనే చెప్పాలి. జనసేనను గెలిపించుకునేందుకు.. ముఖ్యంగా పవన్ కోసం కాపులు ఏకతాటిపైకి వచ్చారు. ఫలితంగా కాపు సామాజిక వర్గం ప్రభావం ఎక్కువగా ఉన్న అన్ని జిల్లాల్లోనూ వైసీపీ తుడిచి పెట్టుకుపోయింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్క సీటు కూడా దక్కించుకోలేదు.ఇక, రాయలసీమలో బలిజ(కాపుల్లో ఒక వర్గం) సామాజిక వర్గం ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ కూడా ఏడు స్థానాలు మినహా.. మొత్తంగా కూటమి తుడిచి పెట్టేసింది. సహజంగా ఇంత రిజల్ట్ వచ్చినప్పుడు.. దీనిని కోల్పోయిన పార్టీగా వైసీపీ అలెర్ట్ అవ్వాలి. గతంలో 2019 ఎన్నికల్లో రెడ్డి సమాజం మొత్తం టీడీపీని వదిలేసింది. రెడ్లు బలంగా ఉన్న నియోజకవర్గాలు.. జిల్లాల్లో ఆ పార్టీ ఒక్కటంటే ఒక్క సీటును కూడా దక్కించుకోలేక పోయింది.దీంతో అలెర్ట్ అయిన చంద్రబాబు వెంటనే తన పార్టీలోని రెడ్డి నేతలను రంగంలోకి దింపి.. మంతనాలు జరిపారు. ఇదే.. తర్వాత కాలంలో రెడ్లను పార్టీకి చేరువ చేసింది. ఈ తరహా వ్యూహాలు వేయడంలో వైసీపీ విఫలమవుతోంది. తాజాగా కాపు సామాజిక వర్గం మరింతగా వైసీపీకి దూరమైంది. ఏ సమస్య ఉన్నా.. తమ వారితోనే చర్చించాలని నిర్ణయించింది. నిజానికి కాపులు.. తమ సమస్యలను రాజకీయాలకు అతీతంగా చర్చించేందుకు ముందుకు వస్తారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆహ్వానిస్తారు.అలాంటిది ఇప్పుడు వైసీపీని పూర్తిగా దూరం పెట్టడానికి కారణం.. జగన్ వైఖరే కారణంగా కనిపిస్తోంది. కాపు నాయకులు పార్టీకి రాజీనామా చేస్తున్నా.. ఆయన పిలిచి మాట్లాడకపోవడంతోపాటు.. వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం.. వంటివి మిగిలి ఉన్న కొద్దిపాటి కాపు సమాజాన్ని నివ్వెరపోయే లా చేస్తోంది. ఏలూరు మాజీ ఎంపీ ఆళ్ల నాని పార్టీకి రాజీనామా చేశారు. గుంటూరు నుంచి పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య పార్టీకి రాం రాం చెప్పారు.ఇలా.. కొందరు నాయకులు పార్టీని వీడినా.. జగన్ వారిని పట్టించుకోకపోవడంతో ఇక, తమకు కూడా జగన్తో అవసరం లేదన్నట్టుగానే కాపులు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిని ఇప్పటికైనా సరిచేసుకునే ప్రయత్నం చేస్తారో.. లేక.. జగన్ మొండిగానే ఉంటారో చూడాలి.

## ఏలేరు దబ్బకాలవకి త్వరలో మొబైల్ బ్రిడ్జి ఏర్పాటు: ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**పెద్దాపురం:**పెద్దాపురం మండలంలో ఏలేరు పరివాహక ప్రాంతాల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధికారులతో కలిసి ఓ సాధారణ వ్యక్తిల షేర్ ఆటోలో పర్యటించారు. ప్రస్తుత పరిస్థితులపై అధికారుల్ని సహాయ చర్లపై వసతి పునరావాస కేంద్రాలు ఆర్మీ టీమ్ పంట నష్టం పలు విషయాలపై పెద్దాపురం ఆర్డీవో తీ. సీతారామారావుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో ఏలేరు పరివాహక ప్రాంత సమస్యలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు , మొబైల్ బ్రిడ్జి ఏర్పాటుకు నిర్మాణ వ్యయం సుమారు 50 లక్షలు ఉంటుందని కలెక్టర్ దృష్టిలో పెట్టమని జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ 50 లక్షల రూపాయలు నిధులు ఇస్తానని చెప్పారని త్వరలోనే మొబైల్ బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని , బ్రిడ్జి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలియజేశారు. అలాగే గ్రామస్తులతో అక్కడక్కడ చిన్నపాటి ముంపు గురైన ప్రదేశాలను ఆయన సందర్శించి అందుతున్న సదుపాయాలపై పరివాహక ప్రాంత కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు అవసరమైన మేరకు అందరూ పునరావస కేంద్రాలకి తరలిరావాలని



అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేసామని అన్ని వసతులు ఉన్నాయని , ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉంటుందని గ్రామస్థలి ఎవరు అధైర్య పడద్దని ఆయన తెలియజేశారు.

## గండి చెరువు వాగులో యువకుడు గల్లంతు



**కాకినాడ:**దేవరపల్లి మండలం యర్నగూడెంలోని గండి చెరువు బ్రిడ్జి వద్ద వాగులో యువకుడు గల్లంతు అయ్యాడు. అతడికోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలిస్తున్నారు. సోమవారం సాయంత్రం బ్రిడ్జి సమీపంలో మోటార్ సైకిల్ అందులో సెల్ఫోన్ వాలెట్ వుండటం స్థానికులు గుర్తించారు. పర్సులోని ఐడి కార్డు పరిశీలించగా సుబ్బరాయపురం గ్రామానికి చెందిన సిహెచ్ శాంతారావు గా గుర్తించారు. శాంతారావు వాగులో గల్లంతు అయ్యాడని భావించి గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. బుధవారం ఉదయం కుడా మృతదేహం లభ్యం కాలేదు....

## ప్రమాద భరితంగా జాతీయ రహదారి



**కాకినాడ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు 216 జాతీయ రహదారి పూర్తిగా జలమయమయింది. దీంతో వాహన చోదకులు, ఆటోవాలాలే కాదు భారీ వాహనాల డ్రైవర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. 216జాతీయ రహదారిపై గొల్లప్రోలు వద్ద ఏర్పాటు చేసిన టోల్ గేట్ వద్ద మూడు అడుగుల కిపైగా నీరు ప్రవహిస్తోంది. అత్యంత ప్రమాదభరితంగా ఇక్కడ పరిస్థితి ఉంది. దీంతో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు .భయం భయంగా వాహనాలు నడుపుతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

## సముద్రంలో యువకుడు గల్లంతు



**వాగాడు :** ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం లో సముద్రం తీరంలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణేష్ నిమజ్జనానికి వచ్చిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు గల్లంతు కాగా వారిలో ఇద్దరు యువకులను పోలీసులు కాపాడారు. మరో యువకుడు ఆచూకీ లభ్యం కాలేదు. గల్లంతైన వ్యక్తి నాయుడుపేటకు చెందిన మునిరాజా గా పోలీసులు గుర్తించారు. నాయుడుపేట నుండి వచ్చి గణేష్ నిమజ్జనం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైన మరో ఇద్దరు యువకులను పోలీసులు చికిత్స నిమిత్తం స్థానిక బాలిరెడ్డి పాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గల్లంతయిన మునిరాజా కోసం మెరైన్ సిబ్బందితో కలిసి పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

## ఏజెన్సీలో భారీ వర్షం స్థంభించిన జనజీవనం




**ఏలూరు:** రెండు రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఏలూరు జిల్లాలోని పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, తదితర గ్రామాలలో కు వెళ్లే రహదారులపై వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. బుట్టాయిగూడెం మండలం రెడ్డిగణపవరం నుంచి రామారావు పేట వెళ్లే రహదారి మధ్యలో జల్లేరు వాగు ఉధృతికి కాజ్వే కింద ఉన్న సిమెంట్ తూరలు కొట్టుకుపోయాయి. బుట్టాయిగూడెం మండలం కామవరం అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయం వద్ద వాగులు ఉదృతంగా ప్రవహించడంతో ఆలయానికి వెళ్లే మార్గాలు ఛిద్రం గా మారాయి. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, గిరిజనులు కలిసి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న భారీ వృక్షాలు జెసిబి సహాయం తో తొలగించి రాకపోకలకు వీలు కల్పించారు. మరో రెండు రోజులపాటు ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా పడనున్న నేపథ్యంలో గిరిజన గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.

# యోగర్ట్ (పెరుగు) వలన స్కిన్ మరియు హెయిర్ కి కలిగే 10 అమేజింగ్ బెనిఫిట్స్!



యోగర్ట్, లేదా దహి వంటి ప్రముఖంగా పిలుస్తారు, ప్రతి కడుపు నొప్పి కోసం నివారణగా ప్రచారం ఉంది. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో, అలాగే ప్రపంచంలోని వంటలలో ఇది కూడా అంతర్భాగంగా ఉంది. కానీ మీరు ఎప్పుడైనా మీ కోసం ఏమి చేయగలరో మీరు ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా? యోగర్ట్ ని వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా పిలుస్తారు. యోగర్ట్ ని తెలుగులో 'పెరుగు' అని, తమిళంలో ''తాయ్యిర్' అని, మలయాళంలో 'తైరు', బెంగాలీలో 'దోయ్' మరియు గుజరాతీలో 'దహి' గా పిలవబడే ఇది కేవలం మీ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మీ చర్మం మరియు జుట్టు పెరుగుదలకు కూడాబాగా సహాయపడుతుంది. అది ఎలానో ఇప్పుడు చదివి తెలుసుకుందాం. 1. చర్మాన్ని తేమగా ఉంచుతుంది మీ చర్మానికి తేమ అవసరమనుకున్నపుడు, ఈ పెరుగుని ముఖానికి రాసుకోవడం వలన మరింతయవ్వనంగా తేజస్సుతో కనిపిస్తారు. 4 టేబుల్ స్పూన్ల పెరుగు 1 టబుల్స్పూన్ కోకో 1 టీస్పూన్ తేనె మీరు ఏమి చేయాలి ఒక చిన్న గిన్నెలో పైన తెలిపిన అన్ని పదార్థాలను తీసుకొని చిక్కగా వచ్చేవరకు బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖం మరియు మెడ భాగంలో రాసుకొని 30 నిముషాల పాటు ఆరనివ్వండి. తరువాత చల్లని నీటితో కడుక్కొన్ని మీ



చర్మాన్ని పొడి బారనివ్వకుండా రక్షించుకోండి. ఇది ఏవిధంగా మనకు సహాయపడుతుంది. పెరుగును సమయానుకూలంగా ఉపయోగించినప్పుడు, అది అప్లై చేసిన ప్రాంతంలో చర్మానికి తేమను అందిస్తుంది.అంతే కాకుండా చర్మం మరింత సాగేలా చేసి మరియు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. 2. ముడుతలను మరియు ఫైన్ లైన్స్ ని తగ్గిస్తుంది సమయం గడుస్తున్న కొద్దీ మీ చర్మం వృద్ధాప్య సంకేతాలను చూపించడం మొదలవుతుంది. ప్రతిరోజూ పెరుగు ని స్కర్బ్ లా ఉపయోగించడం వలన ముడతలు మరియు మచ్చలను నివారించవచ్చు. మీకు అవసరమైనది 2 టేబుల్ స్పూన్ల పెరుగు 1 టబుల్స్పూన్ వోట్స్ మీరు ఏమి చేయాలి 1 టబుల్స్పూన్ వోట్స్ ని 2 టేబుల్ స్పూన్ల పెరుగు లో జతచేసి ఈ మిశ్రమం బాగా మందంగా అయేంతవరకు బాగా కలపండి. మీరు సిద్ధం చేసుకున్న ఈ మిశ్రమాన్ని మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేసుకొని సున్నితంగా వృత్తాకార



కదలికలలో ఉపయోగించి మసాజ్ చేయండి. ఇది మనకి ఎలా సహాయపడుతుంది యోగార్ట్ లోలాక్టిక్ యాసిడ్ కలిగి ఉంటుంది, ఇది ఒక ఎక్స్ఫ్లైటర్ (2) గా పనిచేస్తుంది. ఇది మీ చర్మం మీద వున్న మృతకణాల పొరలను తొలగించి, చర్మం ప్రకాశవంతగా మెరిసేలా సహాయపడుతుంది. 3. మొటిమలతో పోరాడుతుంది యోగర్ట్ మోటిమలతో పోరాడడానికి సమర్థవంతమైన హోమ్ రెమెడీ గా పరిగణించబడుతుంది. సాధారణ పద్ధతిలో, సాదా పెరుగును ఉపయోగించడం వలన మొటిమలను వదిలించుకోవడంలో మీకు సహాయపడుతుంది. మీకు అవసరమైనది 1 టబుల్స్పూన్ పెరుగు ప్రత్తి మీరు ఏమి చేయాలి ఒక చిన్న గిన్నెలో పెరుగుని తీసుకొని, పత్తి ని చిన్న చిన్న బంతులుగా చేసుకొని పెరుగులో ముంచి మొటిమలు వున్న ప్రాంతంలో రాయండి. ఒక ప్రాంతంలో ఉపయోగించిన పత్తిని మళ్ళీ వాడకుండా విసిరేయండి. ఈ విధంగా ఒకే దానితో రిపీట్ చేయడం వలన మొటిమలు వ్యాపించే ప్రమాదముంది. దీనిని రాత్రంతా అలానే ఉంచేసి ఉదయం చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఇది మనకి ఎలా సహాయపడుతుంది పెరుగులో అధిక మొత్తంలో ఉన్న జింక్ మరియు లాక్టిక్ ఆమ్లం మొటిమలను నివారించడంలో ఒక శక్తివంతమైన చికిత్స గా పనిచేస్తాయి. 4.మొటిమల వలన ఏర్పడే మచ్చలు, పిగ్మెంటేషన్ ని పోగొడుతుంది మొటిమలు మరియు మొటిమలు మచ్చలను వదిలించుకోవడంలో ఇది చాలా సమయ పడుతుంది. పెరుగు మరియు నిమ్మ రసం యొక్క కలయికను ఉపయోగించడం వేగంగా వాటిని వదిలించుకోవడం సాధ్యమవుతుంది. మీకు కావలిసినవి 1 టబుల్స్పూన్ యోగర్ట్ ½ టీస్పూన్ నిమ్మ రసం మీరు ఏమి చేయాలి ఒక గిన్నెలో పెరుగు మరియు నిమ్మరసం తీసుకొని బాగా కలపండి ప్రభావిత ప్రాంతాల్లో మిశ్రమాన్ని వర్తించండి. మీ కళ్ళలో దాన్ని తప్పించుకోవద్దు, ఎందుకంటే అది స్టింగ్ కావచ్చు. 15 నిముషాల పాటు ఉంచండి మరియు చల్లటి



నీటితో శుభ్రం చేసుకోండి. ఇది ఎలా పనిచేస్తుంది పెరుగు పిగ్మెంటేషన్ గాయాల ను కలిగించటానికి సహాయపడుతుంది మరియు లాక్టిక్ ఆసిడ్ పిగ్మెంటేషన్ మచ్చలను సంపూర్ణంగా తొలగిస్తుంది. లాక్టిక్ యాసిడ్ చర్మపు పొరను తొలగిస్తుంది, ఇది కొత్త చర్మ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది మచ్చలను మరియు పిగ్మెంటేషన్ కి సమర్థవంతంగా పనిచేస్తుంది. 5. డార్క్ సర్కిల్లను తగ్గిస్తుంది డార్క్ సర్కిల్ల కి కారణం నిద్రలేని రాత్రులు మరియు జన్యు పరమైన లోపాలు కారణం కావచ్చు. వీటిని తగ్గించడానికి పెరుగు సహాయపడుతుంది. మీకు అవసరమైనవి 1 టీస్పూన్ పెరుగు ప్రత్తి ఉండలు మీరు ఏమి చేయాలి పెరుగు లో పత్తి బంతుల్లో ముంచాలి. ప్రశాంతంగా మీ కళ్ళ కింద ఉంచండి 10 నిమిషా ల పాటు ఉండనిచ్చి తరువాత శుభ్రం చేసుకోండి మనకి ఏ విధంగా సహాయపడుతుంది యోగర్ట్ డార్క్ సర్కిల్స్ ని తగ్గించడానికి సహాయపడుతుంది, ఎందుకంటే ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది, చర్మానికి కలిగే దుష్ప్రభావం తగ్గిస్తుంది. దీనిలో వున్న లాక్టిక్ యాసిడ్ కూడా నిరంతర డార్క్ సర్కిల్స్ ని పోగొడుతుంది. 6. చర్మ వ్యాధుల కి చికిత్స రింగ్వార్మ్ లేదా అథ్లెటిక్స్ ఫుట్ వంటి చర్మ అంటురోగాలు అనేక మంది వ్యక్తులను భాదపెడుతూ ఉంటాయి. మీరు ఒక సహజ-సహజ చికిత్స కోసం చూస్తున్నట్లయితే, మీరు పెరుగుని ప్రయత్నించండి. మీకు అవసరమైనది 1 టీస్పూన్ పెరుగు గుడ్డ మీరు



ఏమి చేయాలి వ్యాధి సోకిన ప్రాంతం మీద పెరుగును రాసుకొని మరియు గుడ్డ ని ఉపయోగించండి. సంక్రమణ పోయినంత వరకు రోజుకి రెండుసార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయండి. ఎలా పనిచేస్తుంది యోగర్ట్ ప్రోటీయోటిక్స్ కలిగి ఉంది, ఇది చర్మం అంటురోగాల నుండి ఉపశమనం పొందటానికి సహాయపడుతుంది. 7. సన్ బర్న్స్ నుండి రక్షిస్తుంది సూర్యుని యొక్క జు.వి కిరణాలు వలన సన్ బర్న్స్ ఏర్పడుతాయి. దీనివలన చర్మం బాగా దెబ్బతింటుంది, కొన్నిసార్లు ఎర్రగా మారడం, ఫలితంగా వేడి బొబ్బలు రావడంకూడా జరుగుతుంది. పెరుగు సూర్యరశ్మికి గురైన ప్రాంతాలను నయం చేయడంలో సమృద్ధిగా సహాయపడుతుంది. ఎలా పనిచేస్తుంది సూర్యరశ్మికి గురైన ప్రాంతాల్లో పెరుగును అప్లై చేయడం వలన ఇందులో అధికంగా వుండే జింక్ మీ చర్మాన్ని శాంతబరుస్తుంది. ఎందుకంటే ఇందులో శోథ నిరోధక లక్షణాలు కలిగివుంటాయి యోగర్ట్ వలన జుట్టు కి కలిగే ప్రయోజనాలు! 8. జుట్టుకి కండీషనర్ గా పనిచేస్తుంది మీరు దుకాణాలలో అంబాటులో వున్న కండిషనర్ల లోకనిపించే రసాయనాలు అలసిపోతున్నారా మరియు ఒక సహజ ప్రత్యామ్నాయ కోసం మీరు చూస్తున్నట్లైతే, పెరుగు మీ జుట్టుకి ఒక కండీషనర్ గా పని చేసి జుట్టు పెరుగుదలకు



సహాయపడుతుంది మీకు అవసరమైంది 4 టేబుల్ స్పూన్ల పెరుగు 2 టేబుల్ స్పూన్ల అలో వేరా జెల్ 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె మీరు ఏమి చేయాలి ఒక గిన్నెలో పైన తెలిపిన అన్ని పదార్థాలను చేర్చి బాగా కలపండి. మీరు సిద్ధం చేసుకున్న ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకి ప్యాక్ లాగా అప్లై చేసుకొని ఒక గంటసేపు ఆరనివ్వండి. తరువాత ఒక తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. ఎలా పనిచేస్తుంది పెరుగు లో తేమ లక్షణాలను కలిగి ఉన్నందున, ఇది పొడి మరియు దెబ్బతిన్న జుట్టును మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది . ఇది మీ జుట్టు కి కండీషనర్ గా పనిచేసి మరియు అది జుట్టునిర్వహణకు సహాయపడుతుంది. యోగర్ట్ వలన జుట్టు కి కలిగే ప్రయోజనాలు! 9. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది హెయిర్ ఫాల్ ఎన్నో కారణాల వల్ల జరుగుతుంది. వీటిలో ఒకటి సరైన పోషకాహారం పొందని మడమ ఫోలికల్స్. మీ జుట్టుకు అవసరమైన పోషకాలతో పెరుగు నిండి ఉండటం వలన, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అవసరమైనవి ½ కప్పు పెరుగు 3 టేబుల్ స్పూన్ల మెంతి పొడి మీరు ఏమి చేయాలి ఒక చిన్న కప్పులో పెరుగు ని తీసుకొని మెంతి పొడిని రెడింటిని బాగా కలపండి. ఇప్పుడు ఒక బ్రష్ సహాయంతో మీ జుట్టు మొత్తం అప్లై చేయండి. ఇలా ఒక గంట సేపు ఉంచి తర్వాత తేలికపాటి షాంపూతో కడిగివేయండి.

# కాళ్లపై ముడతలని తగ్గించుకోవడమెలా?




ముడతలతో పాటు ఫైన్ లైన్స్ అనేవి ఏజింగ్ లక్షణాల కిందకి వస్తాయి. వయసుపైబడుతున్న కొద్దీ చర్మంలో కొలాజిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. చర్మంలోని ఎలాస్టిసిటీని పెంపొందించే కొలాజిన్ తక్కువ మొత్తంలో ఉత్పత్తి అవడం వలన ఏజింగ్ లక్షణాలు చర్మంపై దర్శనమిస్తాయి. అందువలన, చర్మం వదులుగా మారి ముడతలు ఏర్పడతాయి. ముఖ్యంగా, ముఖంపై అలాగే మెడపై ముడతలు కనిపిస్తాయి. రాను రాను కాళ్లపై అలాగే చేతులపై కూడా కనిపిస్తాయి. అకాల వృద్ధాప్యం వలన కూడా కాళ్లపై ముడతలు ఏర్పడతాయి. ఇది చూడడానికి కాస్తంత అందవికారంగా కనిపిస్తుంది. కాబట్టి, కాళ్ళపైన ముడతలని సహజంగానే తొలగించుకోవడం మంచిది. సులభమైన హోమ్ రెమెడీస్ ను పాటించి ముడతలకు గుడ్ బై చెప్పవచ్చు. ఏదైనా బ్యూటీ టెక్నిక్ ని పాటించేముందు సాధారణంగానే కాళ్ళని అలాగే చేతులను ఇగ్నోర్ చేస్తాము. అయితే, రోజంతా ఈ శరీర భాగాలే ఎక్కువగా ఒత్తిడికి గురవుతాయి. అందువలన, వీటి గురించి కూడా కేర్ తీసుకోవడం మంచిది.



పాదాలను తరచూ మాయిశ్చరైజ్ చేయడం తప్పనిసరి. డ్రై స్కిన్ కి ముడతలకు అవినాభావ సంబంధం ఉంది. చర్మం తగినంత సెబమ్ ను ఉత్పత్తి చేయకపోతే చర్మం పొడిబారుతుంది. అందువలన, మీరు వెలుపలి నుంచి చర్మానికి తగినంత మాయిశ్చరైజర్ ను అందించాలి. అందువలన, వింటర్ సీజన్ లో మీరు ఎల్లప్పుడూ కాటన్ సాక్స్ ని ధరించి ఉండాలి. ఈ కాలంలోనే చర్మం ఎక్కువగా పొడిబారుతుంది. ఈ పద్దతిని పాటించడం ద్వారా చర్మం పొడిబారదు. కాళ్లపై ముడతలను సహజంగా ఎలా తొలగించుకోవాలి? ఈ పోస్ట్ ని చదివి తెలుసుకోండి. 1. ఆహారంపై శ్రద్ధ వహించండి ఈ సులభమైన పద్దతులను పాటిస్తూ కాళ్లపై అలాగే పాదాలపై ముడతలను తగ్గించుకుంటూనే మీరు తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి. జంక్ ఫుడ్స్ ని అవాయిడ్ చేసి పండ్లను అలాగే గ్రీన్ వెజిటబుల్స్ ను మీ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జ్యూసీ ఫ్రూట్స్ తో పాటు కూరగాయలు మీ శరీరాన్ని



హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. తద్వారా, ముడతల సమస్య మీ దరి చేరదు. 2. తగినంత మంచినీళ్లను తీసుకోవాలి: పొడిబారిన చర్మం సమస్య మిమ్మల్ని వేధిస్తూ ఉంటే మంచినీళ్లను తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీళ్లను తీసుకోవాలి. నీళ్లను తగినంత తీసుకోవడం ద్వారా శరీరం హైడ్రేటెడ్ గా మరి ముడతల సమస్య తగ్గుముఖం పడుతుంది. కాళ్లపై ముడతలు తగ్గుతాయి. పాదాలు అలాగే ఇతర ప్రదేశాల్లో కూడా ముడతలు తగ్గుతాయి. ఈ విధంగా పాదాలపై అలాగే కాళ్లపై ముడతలను సహజంగా తగ్గించుకోవచ్చు. 3. ఆలివ్ ఆయిల్ మసాజ్: ఆయిల్ ఆయిల్ దట్టంగా ఉండటం వలన మీ చర్మంపై ఎక్కువ సేపు నిలిచి ఉంటుంది. మీ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయాలని మీరు భావించినప్పుడు మీ కాళ్ళను అలాగే పాదాలను కాస్తంత ఆలివ్ ఆయిల్ తో మర్దనా చేయండి. నిద్రపోయే ముందు ఈ పద్దతిని పాటించండి. తద్వారా ఆయిల్ అనేది చర్మం లోపలికి వెళ్లి లోపలనుంచి పొడిబారే సమస్యను నిర్మూలిస్తుంది. 4. షీ బటర్ ను అప్లై చేయండి: ముడతలను నిర్మూలించి చర్మానికి తిరిగి జీవం పోసేందుకు షీ బటర్ వంటి కొన్ని చర్మ సంరక్షణ పదార్థాలను చర్మంపై అప్లై చేయాలి. మీ కాళ్ళను, పాదాలను బాగా కడిగి షీ బటర్ తో సున్నితంగా మసాజ్ చేయండి. వారానికి మూడుసార్లు ఈ విధంగా చేయడం ద్వారా మృదువైన పాదాలను సొంతం చేసుకోండి. 5. విటమిన్ ఈ ప్రాముఖ్యతను గుర్తించండి: పాదాలపైనున్న ముడతలను సులువుగా తొలగించుకోవాలనుకుంటున్నారా? అయితే, విటమిన్ ఈ సహాయాన్ని పొందండి. సప్లిమెంట్స్ రూపంలో కూడా తీసుకోవచ్చు. అయితే, ఔషధంలా తీసుకునే కంటే విటమిన్ ఈ పుష్కలంగా కలిగిన స్పినాచ్, ఆల్మండ్స్, పీనట్స్ వంటి ఆహార పదార్థాలని మీ డైట్ లో భాగంగా చేస్తే బిగుతైన అలాగే మృదువైన చర్మం మీ సొంతమవుతుంది. 6. ఈ ప్యాక్ ను ప్రయత్నించండి: బొప్పాయి గుజ్జుని, పైనాపిల్ ని సమాన పరిమాణాలలో తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ తేనెను కలపండి. ఈ పదార్థాలని బాగా కలపండి. ఈ పేస్ట్ ని కాళ్లపై అలాగే పాదాలపై అప్లై చేయండి. దాదాపు ముప్పై నిమిషాల తరువాత ఈ పేస్ట్ ను తొలగించండి. వారానికొకసారి ఈ ప్యాక్ ను వాడటం ద్వారా ఆశించిన ఫలితాన్ని పొందవచ్చు. 7. అవొకాడో ని అప్లై చేయండి: కాళ్లపై, పాదాలపై ఏర్పడిన ముడతలను సహజంగా తొలగించాలన్న ఆలోచనలో మీరున్నట్లయితే మీరు అవొకాడోసహాయాన్ని పొందవచ్చు. ముడతలని, క్రాక్స్ ని తొలగించేందుకు అవొకాడో ప్యాక్ ని క్రమ పద్ధతి లో అప్లై చేయండి. అవొకాడో గుజ్జు ని తీసుకుని ఆలివ్ ఆయిల్ మరియు తేనే కలిపి ఒక ప్యాక్ ను ప్రిపేర్ చేయండి. ముడతలు ఏర్పడే ప్రదేశంలో ఈ ప్యాక్ ను అప్లై చేయండి.



# విటమిన్ సి అధికంగా ఉండే మేటి 15 ఆహారపదార్థాలు

విటమిన్ సి నీటిలో కరిగే ఒక విటమిన్. ఇది శరీరం యొక్క కనెక్టివ్ కణజాలల ఆరోగ్యాన్ని సంరక్షించటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అలాగే మంచి యాంటీ ఆక్సిడెంట్ కూడా. విటమిన్ సి వివిధ గుండె జబ్బుల నుంచి, రోగ నిరోధక వ్యవస్థ లోపాల నుంచి, గర్భ సమయంలో వచ్చిన ఆరోగ్య సమస్యలు , కంటి సమస్యలు మరియు ఆఖరికి చర్మం ముడతలుపడటం నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. విటమిన్ సి ను శరీరం తనంతట తాను ఉత్పత్తి చేసుకోలేదు, అందుకనే విటమిన్ సి లోపం చాలా సాధారణమైనది. విటమిన్ సి లోపం యొక్క ముఖ్య కారణాలలో ఒకటి స్కర్వీ. ఈ స్థితిలో



మీకు చాలా అలసటగా, బలహీనంగా అన్పిస్తుంది. ఈ వ్యాధి మీ ఎముకల, కండరాల బలంపై ప్రభావం చూపి, రోగ నిరోధక వ్యవస్థ పట్టుతప్పేలా చేస్తుంది. విటమిన్ సి లోపం లక్షణాలు మరియు వ్యాధులు .. ఆరోగ్య సమస్యలైన అధిక రక్తపోటు, గాల్ బ్లాడర్ వ్యాధి, స్ట్రోక్, కొన్ని రకాల క్యాన్సర్లు, ఎథిరో స్క్లెరోసిస్ వంటివన్నీ మీ శరీరంలో విటమిన్ సి తక్కువగా ఉంటే వస్తాయి. అందుకని, విటమిన్ సి లోపం రాకుండా, విటమిన్ సి అధికంగా ఉండే మేటి 15 ఆహార పదార్థాల గురించి తెలుసుకోటానికి కింద చదవండి. 1. జామకాయ మంచి వాసనతో పండిన జామకాయలలో విటమిన్ సి చాలా అధికంగా ఉంటుంది. 1 జామకాయలో 62.8 శాతం రోజువారీ కావాల్సిన విటమిన్ సి ఉంటుంది. అందుకని మీరు, ఈ రోజు ఒక జామకాయ తింటే, రేపు విటమిన్ సి గురించి కూడా ఆలోచించక్కర్లేదు. 2. పసుపు పచ్చ క్యాప్సికం పసుపు పచ్చ రంగు క్యాప్సికంలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక పెద్ద క్యాప్సికంలో 341 మి.గ్రాల విటమిన్ సి ఉంటుంది, దీన్ని తినటం వలన మీ రోగనిరోధక శక్తి పెరగటం మాత్రమే కాక, మీ భోజనం, వంటకాలు రంగురంగుల్లో అందంగా కన్పిస్తాయి. 3. కొత్తిమీర కొత్తిమీరలో ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. 1 కప్పు తాజా కొత్తిమీరలో 133 శాతం విటమిన్ సి ఉంటుంది. ఈ మొక్క మీ వంటకాలకి రుచిని మాత్రమే ఇవ్వటం కాక, మీ రోగ నిరోధకశక్తిని కూడా పెంచుతుంది. మీ రోజువారీ భోజనంలో కొత్తిమీరను కూడా చేర్చండి. 4. ఎర్ర క్యాప్సికం ఎర్ర క్యాప్సికంలో విటమిన్ సి ఉంటుంది. 1 కప్పు పచ్చి ఎర్ర క్యాప్సికంలో 317మి.గ్రాల విటమిన్ సి ఉంటుంది. ఎర్ర క్యాప్సికంలో ఉండే ఇతర విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా ఉండటంతో అవన్నీ కలిసి మీ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. విటమిన్ సి లోపంతో పోరాడే అమేజింగ్ డైట్ ఫుడ్స్ ... 5. కివి రుచికరమైన పండు కివిలో అధికమైన విటమిన్ సి ఉంటుంది. ఒక కివి పండులో రోజుకి సరిపోయే విటమిన్ సి లో 273 మిల్లీగ్రాములు లభిస్తుంది.

# ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రూ.కోటి జరిమానా.. ఎందుకంటే..!




దేశంలోని అన్ని పబ్లిక్, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను మానిటర్ చేస్తుంది. ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలు నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఈ సంస్థ ఎస్బీఐ అనుబంధ 'ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్' కంపెనీకి షాకిచ్చింది. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొన్ని నియమాలు ఉల్లంఘించినట్లు తేలడంతో ఐఆర్‌డీఏఐ భారీ జరిమానా విధించింది. పాలసీబజార్, ఎంఐసీ ఇన్సూరెన్స్, కంపేర్ పాలసీ, ఈజీ పాలసీ, విష్ఫిన్ వంటి ఇన్సూరెన్స్ వెబ్ అగ్రిగేటర్‌లతో కంపెనీ పని చేస్తున్న విధానంలో అనేక సమస్యలను ఐఆర్‌డీఏఐ గుర్తించింది. ఇన్సూరెన్స్ వెబ్ అగ్రిగేటర్స్, అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో ఉల్లంఘనలకు పాల్పడినందుకు రూ.1 కోటి పెనాల్టీ విధించింది. ఎస్‌బీఐ లైఫ్ వెబ్ అగ్రిగేటర్లు అందించే సేవలను స్పష్టంగా పేర్కొనలేదు. వారికి ఎంత చెల్లించిందో వెల్లడించలేదు. కంపెనీ 2018, 2019 ఆర్థిక సంవత్సరాల్లో ఎక్స్‌టెంట్ మార్కెటింగ్ అండ్ టెక్నాలజీస్ అనే విక్రేతకు రూ.1.93 కోట్ల విలువైన చెల్లింపులు చేసింది. అయితే చట్ట ప్రకారం ఈ చెల్లింపులను %×=ణూ×% కి రిపోర్ట్ చేయలేదు. విస్తారమైన మార్కెటింగ్ బాధ్యతలను నిర్వహించడానికి తగినంత మౌలిక సదుపాయాలను కలిగి లేదు. థర్డ్ పార్టీలపై ఎక్కువగా ఆధారపడింది. వాస్తవానికి రెవెన్యూలో 95% ఇతర కంపెనీలకు బదిలీ అయింది. ఎస్‌బీఐ లైఫ్ తన ఔట్‌సోర్సింగ్ పార్ట్నర్స్‌తో చేసుకున్న ఒప్పందాల్లో పారదర్శకత లేదని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ గుర్తించింది. వెబ్ అగ్రిగేటర్లకు ఎస్‌బీఐ లైఫ్ చాలా ఎక్కువ ఫీజులు చెల్లించినట్లు కూడా ఐఆర్‌డీఏఐ తేల్చింది. ఇకపై నిబంధనలను అనుసరించే కొత్త, సమగ్రమైన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని అభివృద్ధి చేయాలని ఎస్‌బీఐ లైఫ్‌ను ఆదేశించింది. కంపెనీ తప్పనిసరిగా కనుగొన్న లోపాలను డైరెక్టర్ల బోర్డుకు సమర్పించాలని సూచించింది. ఎస్‌బీఐ లైఫ్ డెత్ క్లెయిమ్‌లను ఎలా హ్యాండిల్ చేసిందనే విషయంలో కూడా సమస్యలను గుర్తించింది. నిర్దిష్టంగా కంపెనీ 21 క్లెయిమ్‌లను తిరస్కరించింది. సమాచారాన్ని బహిర్గతం చేయకపోవడం లేదా పాలసీ జారీ చేసిన మూడు సంవత్సరాలలోపు మరణం సంభవించడం కారణాలుగా చూపింది.

# సింగిల్ చార్జింగ్‌తో 500 కి.మీ.



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : దేశీయ ఆటో రంగ దిగ్గజం మారుతీ సుజుకీ.. ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) మార్కెట్‌లో గ్రాండ్ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ఆధారిత వాహన మార్కెట్‌లో దూసుకుపోతున్న మారుతీ.. విద్యుత్తు ఆధారిత వాహన మార్కెట్‌లో మాత్రం వెనుకబడిపోయింది. దాదాపుగా అన్ని సంస్థలు ఈవీ సెగ్మెంట్‌పై ఇప్పుడు గట్టిగానే ఫోకస్ చేస్తున్నాయి మరి. ఈ క్రమంలో మారుతీ సైతం వచ్చే ఏడాది జనవరిలో తమ తొలి ఈవీ మాడల్‌ను మార్కెట్‌కు పరిచయం చేయాలనుకుంటున్నది. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్లకుపైగా ప్రయాణించేలా ఓ మధ్య శ్రేణి ఎస్‌యూవీని తీసుకురాబోతున్నది. ఈ మేరకు మంగళవారం ఇక్కడ జరిగిన 64వ సియామ్ వార్షిక సమావేశానికి హాజరైన మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) పార్థో బెనర్జీ విలేకరులకు తెలిపారు. అయితే ధర ఎంత? అన్న వివరాలు మాత్రం తెలియజేయలేదు. ఈవీ మార్కెట్‌లోకి ప్రవేశించే ముందు వాహనదారుల సౌకర్యార్థం పటిష్టమైన మౌలిక సదుపాయాల వ్యవస్థను ఏర్పర్చాలని మారుతీ సుజుకీ భావిస్తున్నది. అందుకే ఈవీల చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పే దిశగా అడుగులు వేస్తున్నట్టు బెనర్జీ వెల్లడించారు. అలాగే తమ ఈవీ కార్లను కొన్నవారు ఐదేండ్ల తర్వాత అమ్ముకున్నా తగిన రేటు పలికేలా కృషి చేస్తున్నట్టు వివరించారు. ఆటో మార్కెట్‌లో రీసేల్ వాల్యూ కూడా ముఖ్యమేనన్నారు. 'మేము కేవలం ఈవీలనే మార్కెట్‌కు పరిచయం చేయాలనుకోవడం లేదు. కస్టమర్లకు కావాల్సిన అన్ని సౌకర్యాలనూ కల్పించాలనుకుంటున్నాం' అని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే 2030కల్లా ఎగుమతుల్ని మరింత పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు సియామ్ సమావేశంలో మాట్లాడుతూ సంస్థ ఎండీ, సీఈవో హిసాషి తెలిపారు.

పండుగ సీజన్‌లో ఆఫర్లు?

గతకొద్ది నెలలుగా మార్కెట్‌లో నెలకొన్న మందగమనంతో ఆటో అమ్మకాలు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. డిమాండ్ లేక వాహనాలు పెద్ద ఎత్తున డీలర్ల దగ్గరే ఉండిపోతున్నాయి. దీంతో వాహన తయారీ సంస్థలు సైతం ఎక్కువగా సరఫరా చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాబోయే పండుగ సీజన్‌పై అన్ని కంపెనీలు భారీగానే ఆశలు పెట్టుకున్నాయి. ముఖ్యంగా డీలర్ల వద్ద మిగిలిపోయిన వాహన నిల్వలన్నీ తరిగిపోయేలా, కొనుగోలుదారులను ఆకర్షించేలా ఆయా మాడల్స్‌పై ఆఫర్లను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇక ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్నామని బెనర్జీ తెలియజేశారు. దీంతో ఈ పండుగ సీజన్‌లో కార్ల ధరలు తగ్గవచ్చన్న అంచనాలు ఊపందుకున్నాయి. ఏటా దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్‌లతో రాబోయే 3-4 నెలలు ఆటో మార్కెట్‌లో సందడి నెలకొంటుంది. దీన్ని ఒడిసి పట్టుకొని బిజినెస్‌ను పెంచుకోవాలని అంతా సహజంగానే ప్రయత్నిస్తుంటారు.

# ప్రతి గంటకు 53 ప్రమాదాలు.. 19 మరణాలు..!




భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఇందులో 19 మరణాలు నమోదవుతున్నాయంటూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రోడ్డు భద్రతపై వాహనాల తయారీ కంపెనీలకు ఆయన కీలక విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. రహదానులపై వాహనదారులు, పాదచారులకు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సొసైటీ ఆఫ్ ఇండియాన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ 64వ వార్షిక సదస్సులో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంపై భాగస్వాములు దృష్టి సారించాలని కోరారు. దేశంలో అందరికీ సురక్షితమైన రహదానులను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. డ్రైవర్లు స్థానిక నియమాలు, నిబంధనలపై అవగాహన కలిగి ఉన్నారని, అలాగే వాహనాలు నడపడం, నడపడంలో నైపుణ్యం కలిగి ఉండేలా డ్రైవింగ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని తయారీదారులను కోరారు. దేశంలో ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు సంభవిస్తున్నాయని.. ఈ విషయంలో ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ప్రమాదాల్లో 45శాతం ద్విచక్ర వాహనాలతో, 20శాతం పాదచారులతోనే జరుగుతున్నాయన్నారు. శిక్షణ పాఠశాలలు ఏర్పాటు చేయగలిగితే డ్రైవర్లకు శిక్షణ ఇవ్వగలమని.. ఇది నిజంగా సానుకూల పరిష్కారం కావచ్చన్నారు. నాసిరకం రోడ్ల నిర్మాణం, సూచికలపై కేంద్ర రోడ్లు రహదారుల శాఖ దృష్టి సారించిందన్నారు. వాహనాల భద్రతను సైతం నొక్కి చెప్పారు. భారత్ ఎన్‌క్యాప్ ప్రాముఖ్యతను సైతం ఆయన హైలెట్ చేశారు. కస్టమర్లకు సురక్షితమైన వాహనాలను కలిగి ఉండేందుకు తయారీదారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని భారత్ ఎన్‌క్యాప్ నిర్ధారిస్తుందన్నారు. కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ అనేది భారత మార్కెట్‌లో విక్రయించే వాహనాలకు సొంత క్రాష్ సేఫ్టీ రేటింగ్. ప్రయాణీకుల భద్రత, పిల్లల భద్రత, కారులో అందుబాటులో ఉన్న సేఫ్టీ పరికరాల ఆధారంగా ప్రతి కారు మోడల్‌కు రేటింగ్ ఇస్తుంది.

# పీపీఎఫ్ రూల్స్‌పై ప్రభుత్వం క్లారిటీ.. వారే అసలు టార్గెట్..!




భారతదేశంలోని ప్రజలు చాలా ఏళ్లుగా మెరుగైన పెట్టుబడి ఎంపికగా పీపీఎఫ్‌ను ఎంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా నెలవారీ పొదుపు చేసే వారు కచ్చితంగా పీపీఎఫ్ అకౌంట్ తీసుకుంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల ప్రభుత్వం పీపీఎఫ్ నిబంధనలను సవరించింది. ఈ నిబందనల విషయంలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వైరల్ అవుతున్నాయి. భారతదేశంలోని ప్రజలు చాలా ఏళ్లుగా మెరుగైన పెట్టుబడి ఎంపికగా పీపీఎఫ్‌ను ఎంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా నెలవారీ పొదుపు చేసే వారు కచ్చితంగా పీపీఎఫ్ అకౌంట్ తీసుకుంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల ప్రభుత్వం పీపీఎఫ్ నిబంధనలను సవరించింది. ఈ నిబందనల విషయంలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మైనర్లకు తీసుకునే పీపీఎఫ్ అకౌంట్స్ గురించి ఈ వార్తలు బాగా వైరల్ అవుతున్నాయి. అయితే ఈ అనుమానాలకు చెక్ పెట్టేలా ప్రభుత్వం పీపీఎఫ్ నిబంధనల సవరణ గురించి క్లారిటీ ఇచ్చింది. పీపీఎఫ్ నిబంధనల విషయాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. చాలా వరకు మైనర్లకు తెరిచిన పీపీఎఫ్ ఖాతాలు గార్డియన్ లేకుండానే ఉన్నాయని, అలాగే నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని అధికారులు చెబుతున్నారు. ఈ సవరించిన కొత్త నియమాలు ప్రత్యేకంగా పథకం మార్గదర్శకాల నుండి వైదొలిగే క్రమరహిత ఖాతాలను పరిష్కరిస్తాయి. ప్రతి వ్యక్తికి ఒక ఖాతా పరిమితిని దాటవేయడానికి కొంతమంది వ్యక్తులు మైనర్‌ల పేరుతో బహుళ ఖాతాలను తెరిచినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# పెరుగుతున్న కనీస పింఛన్ డిమాండ్లు.. ప్రైవేట్ ఉద్యోగులకు ఊరట దక్కేనా..?




ఇటీవల కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ ఉద్యోగుల కోసం ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ను అభివృద్ధి చేస్తుంది. అయితే ప్రభుత్వం తమ పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ రంగ ఉద్యోగులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పరిధిలో ఉన్న ప్రైవేట్ ఉద్యోగులు ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) ద్వారా కనీస పెన్షన్‌ను పొందుతున్నారు. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో తమ నెలవారీ పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని కోరుతున్నారు. చెన్నైలోని ఈపీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియాకు లేఖ పంపింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ ఉద్యోగుల కోసం ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ను అభివృద్ధి చేస్తుంది. అయితే ప్రభుత్వం తమ పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ రంగ ఉద్యోగులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పరిధిలో ఉన్న ప్రైవేట్ ఉద్యోగులు ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) ద్వారా కనీస పెన్షన్‌ను పొందుతున్నారు. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో తమ నెలవారీ పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని కోరుతున్నారు. చెన్నైలోని ఈపీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియాకు లేఖ పంపింది. కనీస పెన్షన్‌ను ప్రస్తుత మొత్తం నుండి 9,000 రూపాయలకు పెంచాలని అభ్యర్థించింది. ఈపీఎస్ పథకం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 75 లక్షల మంది ఉద్యోగులను కవర్ చేస్తుంది. కొత్త యూపీఎస్ నుంచి 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు ప్రయోజనం పొందుతారు. అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగుల పింఛన్ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని కోరుతుంది. పెన్షన్ సమస్యను నేరుగా ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లాలని చెన్నై ఈపీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. కనీస పెన్షన్‌ను రూ.7,500కి పెంచాలని కోరుతూ గత జూలైలో ఢిల్లీలో ఈపీఎస్-95 జాతీయ ఆందోళన కమిటీ నిరసన తెలిపిందని గుర్తు చేశారు. ఈ కమిటీ మహారాష్ట్ర నుండి దాదాపు 78 లక్షల మంది రిటైర్డ్ పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న 7.5 కోట్ల పారిశ్రామిక రంగ ఉద్యోగుల కోసం ఈ సంఘం పోరాడుతుంది. ప్రస్తుతం ఈపీఎస్ 1995 పథకం కింద కనీస పింఛను రూ. 1,000గా ఉంది. కనీస పింఛన్‌ను 2014లో కేంద్రం ఆమోదించింది. గత సంవత్సరం కార్మిక మంత్రిత్వ శాఖ ఈ మొత్తాన్ని రూ. 2,000కి పెంచాలని ప్రతిపాదించింది. అయితే ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ మార్పును ఇంకా ఆమోదించలేదు. ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్‌లు నిర్దిష్ట సూత్రాన్ని ఉపయోగించి లెక్కిస్తారు. పింఛను మొత్తం ఒక ఉద్యోగి యొక్క ప్రాథమిక వేతనాన్ని వారి మొత్తం సర్వీస్ సంవత్సరాలతో గుణించి ఆపై ఫలితాన్ని 70తో భాగించడం ద్వారా నిర్ణయిస్తారు. ఉదాహరణకు, ఒక ఉద్యోగి ప్రాథమిక జీతం రూ. 50,000 అయితే వారు 30 సంవత్సరాలు పనిచేస్తే (50,000 %ఇ% 30) / 70 చేస్తే అతనికి నెలవారీ పింఛన్ రూ. 21,428 వస్తుంది. ప్రైవేట్ రంగ ఉద్యోగులు ప్రతి నెలా తమ ప్రాథమిక జీతంలో 12 శాతం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్)కి జమ చేస్తారు. యజమానులు కూడా అదనంగా 12 శాతం కలిపి జమ చేస్తారు. యజమాని 12 శాతం సహకారంలో 8.33 శాతం ఈపీఎస్ పెన్షన్ ఫండ్‌కు కేటాయించి, మిగిలిన 3.67 శాతం ఉద్యోగి ఈపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. ప్రస్తుతం పీఎఫ్ తగ్గింపు రూ. 15,000 నుంచి ప్రారంభమయ్యే జీతాలకు వర్తిస్తుంది. అయితే ఇటీవల కార్మిక మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు ఈ పరిమితిని రూ. 21,000కి పెంచాలని సూచిస్తున్నారు.

# ఆ బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై రాబడి వరద.. ఆకర్షణీయ వడ్డీ రేట్లు మీ సొంతం



భారతదేశంలో చాలా మంది ప్రజలు పొదుపుపై ఎక్కువ మక్కువ చూపుతూ ఉంటారు. ముఖ్యంగా రిస్క్ లేని పెట్టుబడుల్లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ముఖ్యంగా చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి పథకాల్లో పెట్టుబడులు పెడుతూ ఉంటారు. అయితే ఇటీవల ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల బ్యాంకులకు వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోవచ్చని అంచనా వేశారు. ఈ మేరకు రుణదాతలు డిపాజిట్లను ఆకర్షించడానికి బ్యాంకులు త్వరలో రేట్లను సర్దుబాటు చేసే అవకాశం ఉంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రస్తుతం 7.9 శాతం వడ్డీని అందిస్తున్నాయి. భారతదేశంలో చాలా మంది ప్రజలు పొదుపుపై ఎక్కువ మక్కువ చూపుతూ ఉంటారు. ముఖ్యంగా రిస్క్ లేని పెట్టుబడుల్లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ముఖ్యంగా చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి పథకాల్లో పెట్టుబడులు పెడుతూ ఉంటారు. అయితే ఇటీవల ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల బ్యాంకులకు వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోవచ్చని అంచనా వేశారు. ఈ మేరకు రుణదాతలు డిపాజిట్లను ఆకర్షించడానికి బ్యాంకులు త్వరలో రేట్లను సర్దుబాటు చేసే అవకాశం ఉంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రస్తుతం 7.9 శాతం వడ్డీని అందిస్తున్నాయి. ప్రస్తుతం, భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, డిపాజిటర్ వయస్సు పదవీకాలాన్ని బట్టి రూ. 3 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7.9 శాతం వరకు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను అందిస్తోంది. ఐసీఐసీఐ బ్యాంక్ 7.8 శాతం వరకు ఇస్తుండగా, యాక్సిస్ బ్యాంక్ 7.75 శాతం వరకు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల్లో వడ్డీ రేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాజా వడ్డీ రేట్లు


ఏడు రోజుల నుంచి 29 రోజుల వరకు సాధారణ ప్రజలకు 3.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం
30 రోజుల నుంచి 45 రోజుల వరకు సాధారణ ప్రజలకు %-% 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.00 శాతం
46 రోజుల నుంచి ఆరు నెలల కంటే తక్కువ వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 4.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 5.00 శాతం
6 నెలల 1 రోజు నుంచి 9 నెలల కంటే తక్కువ వ్యవధికి సాధారణ ప్రజలకు 5.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.25 శాతం
9 నెలల 1 రోజు నుంచి 1 సంవత్సరం కంటే తక్కువ వ్యవధికి సాధారణ ప్రజలకు %-% 6.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.50 శాతం
1 సంవత్సరం నుంచి 15 నెలల కంటే తక్కువ వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 6.60 శాతం, సీనియర్ సిటిజన్లకు %-% 7.10 శాతం
15 నెలల నుంచి 18 నెలల కంటే తక్కువ వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం
18 నెలల నుంచి 21 నెలల కంటే తక్కువ వ్యవధికి సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం
2 సంవత్సరాల 11 నెలల నుంచి 35 నెలల వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 7.35 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.85 శాతం
4 సంవత్సరాల 7 నెలల నుంచి 55 నెలల వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం

యాక్సిస్ బ్యాంక్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు

7 రోజుల నుంచి 29 రోజుల వరకు సాధారణ ప్రజలకు 3.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం
30 రోజుల నుంచి 45 రోజుల వరకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.00 శాతం
46 రోజుల నుంచి 60 రోజుల వరకు సాధారణ ప్రజలకు 4.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.75 శాతం
61 రోజుల నుంచి 3 నెలల కంటే తక్కువ సాధారణ ప్రజలకు 4.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 5.00 శాతం
3 నెలల నుంచి 6 నెలల కంటే తక్కువ వరకు సాధారణ ప్రజలకు 4.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 5.25 శాతం
6 నెలల నుండి 9 నెలల కంటే తక్కువ వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 5.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.25 శాతం
9 నెలల నుంచి 1 సంవత్సరం కంటే తక్కువ వ్యవధి వరకు సాధారణ ప్రజలకు 6.00 శాతంబీ సీనియర్ సిటిజన్లకు 6.50 శాతం
1 సంవత్సరం నుంచి 15 నెలల కంటే తక్కువ వరకు సాధారణ ప్రజలకు 6.70 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం
16 నెలల నుంచి 17 నెలల కంటే తక్కువ వరకు సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.60 శాతం
17 నెలల నుంచి 18 నెలల కంటే తక్కువ వరకు సాధారణ ప్రజలకు 7.20 శాతంబీ సీనియర్ సిటిజన్లకు 7.70 శాతం

ఐసీఐసీఐ బ్యాంక్ తాజా వడ్డీ రేట్లు

ఏడు రోజుల నుంచి 29 రోజుల వరకు సాధారణ ప్రజలకు 3.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం
30 రోజుల నుంచి 45 రోజుల వరకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.00 శాతం
46 రోజుల నుంచి 60 రోజుల వరకు సాధారణ ప్రజలకు 4.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.75 శాతం
61 రోజుల నుంచి 90 రోజుల వరకు సాధారణ ప్రజలకు 4.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 5.00 శాతం
91 రోజుల నుంచి 184 రోజుల వరకు సాధారణ ప్రజలకు 4.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 5.25 శాతం
1 సంవత్సరం నుంచి 15 నెలల కంటే తక్కువ వరకు సాధారణ ప్రజలకు 6.70 శాతం, సీనియర్ సిటిజన్లకు %-% 7.20 శాతం
15 నెలల నుంచి 18 నెలల కంటే తక్కువ సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం
2 సంవత్సరాల 1 రోజు నుంచి 5 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 7.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం
5 సంవత్సరాల 1 రోజు నుంచి 10 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.90 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.40 శాతం




# దేవర.. మరో ఆచార్య! నెట్టింట రచ్చ రచ్చ




ఎంతో మంది అభిమానులు చాలాకాలంగా ఎదురు చూసిన జూ.ఎన్టీఆర్ దేవర సినిమా ట్రైలర్ నిన్న (మంగళవారం) రిలీజైంది. అయితే సినిమా కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్న ప్రజలకు ఈ ట్రైలర్ బాగా నిరుత్సాహ పర్చింది. దీంతో సోషల్ మీడియాలో తెగ ట్రోలింగ్ చెస్తున్నారు.. ఎంతో మంది అభిమానులు చాలాకాలంగా ఎదురు చూసిన జూ.ఎన్టీఆర్ దేవర సినిమా ట్రైలర్ నిన్న (మంగళవారం) రిలీజైంది. అయుతే సినిమా కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్న ప్రజలకు ఈ ట్రైలర్ బాగా నిరుత్సాహ పర్చింది. దీంతో కొరటాల శివ కేజీఎఫ్ పార్మాట్ లో ఈ సినిమా తీద్దామనుకున్నాడు.. కానీ అది ఆచార్యలానే అయిందనిపిస్తూందంటూ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో ఆచార్య సినిమాలోని సన్నివేశాలను, దేవర ట్రైలర్‌లోని సన్నివేశాలను కంపేర్ చేస్తూ మరీ ట్రోలింగ్ చెస్తూ ఉన్నారు.. అయితే.. ఆచార్య సినిమా అనంతరం దర్శకుడు కొరటాల శివ అల్లు అర్జున్‌తో ఓ సినిమా చెయాల్సి ఉంది. ఆ సినిమాను తొలుత ఎనౌన్స్ చేశారు కూడా. అయితే అనూహ్యంగా ఆ సినిమా క్యాన్సిల్ అవటం.. సడెన్‌గా ఎన్టీఆర్‌తో కొరటాల శివ సినిమా ఫిక్స్ అవటం వెంటనే జరిగిపోయింది. ఆచార్య సినిమా ఫలితం, దాని తదనంతరం చిరంజీవి చేసిన కొన్ని కామెంట్స్.. కొరటాల ఇమేజ్‌ను కంప్లీట్‌గా దెబ్బతీసిన పరిస్దితి కనిపించింది. ఈ క్రమంలో కొరటాల శివ తానేంటో మరలా నిరూపించుకోవాల్సిన పరిస్దితి ఏర్పడింది. ఎన్టీఆర్ కొరటాల శివపై నమ్మకంతో దేవర చేసే అవకాశం ఇచ్చినపుడు.. అభిమానుల నుంచి రకరకాల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గత ఏడాది కాలంగా దేవర సినిమా చిత్రీకరణ జరగటం.. ఈ సినిమా ఓపెనింగ్ మొదలు.. కాస్టింగ్ సెలెక్షన్.. రెండు పార్టులుగా సినిమాను ప్రకటించటం.. ఇలా నిదానంగా దేవరపై హైప్ క్రియేట్ అయిందనుకున్న క్రమంలో ట్రైలర్ రిలీజ్ అయి దేవరపై ఉన్న పాజిటివ్ బజ్‌ను కాస్త డిస్ట్రబ్ చేసినట్లు కన్పిస్తోంది. రాజమౌళి, ఎన్టీఆర్ ప్రతిభను తగ్గ పాత్రను డిజైన్ చేసి వరల్డ్ వైడ్ రీచ్ వచ్చేలా చేశారని.. కొరటాల మాత్రం రెగ్యులర్ కమర్షియల్ సినిమా తరహాలోనే దేవర సినిమాను, ఎన్టీఆర్ పాత్రను డిజైన్ చేయటం బాలేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తున్నారు. కొంతమంది ట్రైలర్‌పై తీవ్ర స్థాయిలో మండి పడుతూ ఇది మరో బచ్చన్ అవుతుందంటూ వీడియోలు చేసి యూ ట్యూబ్‌లో పెడుతున్నారు. అంతేకాదు.. దేవర ట్రైలర్ చూశాక, నిర్మాణ విలువలు భారీగా ఉన్నా.. కంటెంట్ ఏమాత్రం ఆసక్తికరంగా లేదని.. ఎన్టీఆర్ కొరటాలకు ఛాన్స్ ఇచ్చి తప్పు చేశాడా అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు అల్లు అర్జున్ అభిమానులు.. దేవర సబ్జెక్ట్ ను వదులుకుని తమ హీరో సేఫ్ అయ్యాడంటూ రిప్లై ఇస్తున్నారు. ఇదిలాఉండగా ఇక రాజమౌళితో సినిమా చేసిన ఏ హీరోకైనా నెక్స్ట్ మూవీ ఫ్లాప్ అనే సెంటిమెంట్ ఇండస్ట్రీలో ఉన్న తరుణంలో.. కొరటాల శివ దాన్ని బ్రేక్ చేసి ఎన్టీఆర్‌కు హిట్ ఇచ్చి.. తాను కంబ్యాక్ ఇస్తాడని ఆశించిన వారంతా దేవర ట్రైలర్ చూసి సైలెన్స్ అయ్యారంటూ ట్రోలింగ్ జరుగుతోంది.

# తెలంగాణ ఫిలించాంబర్ అధ్యక్షుడిగా 6వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతాని రామకృష్ణ గౌడ్

తెలంగాణ ఫిలింఛాంబర్ ఎన్నికలు తాజాగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ప్రతాని రామకృష్ణ గౌడ్. ఆయన తెలంగాణ ఫిలింఛాంబర్ అధ్యక్షుడిగా వరుసగా ఆరోసారి బాధ్యతలు చేపడుతున్నారు. 16 వేల మంది ఈ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణ ఫిలింఛాంబర్ ఎన్నికల ఫలితాలు వెల్లడించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిలింఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – తెలంగాణ ఫిలింఛాంబర్ ఏర్పాటు చేసి 12 ఏళ్లవుతోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో నేను ఆరోసారి వరుసగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. నాపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు. రెండేళ్లు ఈ పదవీ కాలం. ఈ రెండేళ్లలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ప్లాన్ చేస్తున్నాం. మొత్తం 24 క్రాఫ్టుల్లో కలిపి తెలంగాణ ఫిలింఛాంబర్ లో 16వేల మంది ఉన్నారు. నిర్మాతలే వెయ్యి మంది ఉన్నారు. ఇప్పటిదాకా మా అసోసియేషన్ నుంచి 200కు పైచిలుకు సినిమాలు సెన్సార్ అయ్యాయి. ఈ ఏడాది 70 సినిమాలు సెన్సార్ చేశాం. సినిమా ఔట్ డోర్ షూటింగ్ ల సమయంలో యూనిట్ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు, చిన్న చిత్రాలకు రాయితీలు వంటివి ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. నాతో పాటు వివిధ పోస్టులకు ఎన్నికైన నా మిత్రులకు శుభాకాంక్షలు చెబుతున్నా. అన్నారు. ఉపాధ్యక్షుడు డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ – తెలంగాణ ఫిలింఛాంబర్ కు ఉపాధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించిన సభ్యులకు, తన పూర్తి సహకారం మాకు అందిస్తున్న ప్రతాని రామకృష్ణ గౌడ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. వచ్చే రెండేళ్లలో మంచి కార్యక్రమాలు మా సభ్యుల కోసం చేపట్టబోతున్నాం. మాకు పర్మినెంట్ ఆఫీస్, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు వంటి వాటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలవనున్నాం. అలాగే సీరియల్స్, సినిమాల్లో తెలంగాణ నటీనటులకు, టెక్నిషియన్స్ కు అకాశాలు వచ్చేలా మా వంతు ప్రయత్నం చేస్తాం. అన్నారు. సెక్రటరీస్ విద్యాసాగర్, కాచం సత్యనారాయణ మాట్లాడుతూ – తెలంగాణ ఫిలింఛాంబర్ కు సెక్రటరీగా ఎన్నికవడం సంతోషంగా ఉంది. మాకు సపోర్ట్ గా నిలబడిన ప్రతి ఒక్క సభ్యుడికి థ్యాంక్స్ చెబుతున్నాం. మా అసోసియేషన్ మెంబర్స్ సినిమాలకు సెన్సార్ సమస్యలు వచ్చినప్పుడు వాళ్లతో పాటు వెళ్లి సమస్యలు పరిష్కరించాం. అలాగే నెంబర్ వన్ అసోసియేషన్ గా తెలంగాణ ఫిలింఛాంబర్ ను భవిష్యత్ లో తీర్చిదిద్దుతాం అన్నారు. టీ మా ప్రెసిడెంట్ రశ్మి ఠాకూర్ మాట్లాడుతూ – తెలంగాణ ఫిలింఛాంబర్ లో ఏకగ్రీవంగా ఇదే కమిటీని ఎన్నుకోవడం ఇది వరుసగా మూడోసారి. దీంతోనే మా అసోసియేషన్ లో ఎంత ఐక్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. కోవిడ్ టైమ్ లో రామకృష్ణ గౌడ్ గారు ఎంతోమందికి హెల్ప్ చేశారు. ఇకపైనా మా సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా హెల్ప్ చేసేందుకు ఈ కమిటీ సిద్ధంగా ఉంటుంది. అన్నారు. టి. మా సెక్రటరీ స్నిగ్ధ మాట్లాడుతూ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యలందరికి కృతజ్ఞతలు. అవకాశం కల్పించిన మా తెలంగాణ ఛాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ గారికి థాంక్స్ అన్నారు. కె.ఎల్.ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ నేను టీ మా వైస్ చైర్మన్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది కారకులైన డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారికి అలాగే మెంబర్స్ అందరికీ చాలా చాలా థాంక్స్. తప్పకుండా ఆర్టిస్ట్ అసోసియేషన్ అలాగే ఛాంబర్ డెవలప్మెంట్ కోసం మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని అలాగే మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి తప్పకుండా ప్రభుత్వ సహకారం తీసుకోవడానికి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారితో వెళ్లి ప్రభుత్వ సహకారం తీసుకొని చాంబర్ డెవలప్మెంట్ కు తప్పకుండా కృషి చేస్తాను అన్నారు. ఫైట్ మాస్టర్ రవి మాట్లాడుతూ కొత్తగా ఫైట్ మాస్టర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారికి ధన్యవాదాలు. నన్ను చైర్మన్ గా, కన్నా గౌడ్ గారిని సెక్రెటరీగా, కృష్ణ గారిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా చేశారు. నూట ఎనిమిది దేశాలలో నాంచాక్ గోల్డ్ మెడలిస్ట్ అయిన రవి ఫైట్ మాస్టర్. కరాటేకు సంబంధించి హీరో సుమన్ గారు కూడా మాకు పూర్తి సహకారం అందిస్తారు. వారికి కూడా ఈ సందర్భంగా థాంక్స్ చెప్తున్నాను. అలాగే డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారికి కూడా చాలా చాలా థాంక్స్ అన్నారు. తెలంగాణ ఫిలింఛాంబర్ ఉపాధ్యక్షులుగా ఏ గురురాజ్, డి.కోటేశ్వరరావు, జి. వరప్రసాద్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీస్ గా జె.వి.ఆర్, విద్యాసాగర్, కాచం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ గా పినిశెట్టి అశోక్ కుమార్, పి. వరప్రసాద్ రావ్, వై.శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీస్ గా సోమిరెడ్డి, ఎం. బిందు, ట్రెజరర్ గా డా.పి ప్రకాష్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా 12 మంది ఎన్నికయ్యారు. అలాగే టి. మా ప్రెసిడెంట్ గా రేష్మి ఠాగూర్, వైస్ ప్రెసిడెంట్స్ గా కె.ఎల్.ఎన్. ప్రసాద్, బి. కిషోర్ తేజ, ఎన్. లక్ష్మి సామ్రాజ్యం, జనరల్ సెక్రటరీస్ గా ఎస్. స్నిగ్ధ మద్వాని, బి. రమేష్ యాదవ్, జాయింట్ సెక్రెటరీస్ గా ఎల్. వెంకన్న, బి. ప్రేమ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ గా డా.ఆకుల రమేష్, చింతల శ్రీ శ్రీనివాస్, ఈసి మెంబర్ గా జి. సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఇంకా తెలంగాణ ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా డా. టి రమేష్ నాయుడు, డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్. వంశీ ప్రతాప్ గౌడ్, ఫైట్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా వి. రవి, తెలంగాణ ఫిల్మ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా జి. రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబెర్స్, మరియు ఛాంబర్ సభ్యులు పాల్గొన్నారు.

# మొదలయ్యేది ఎప్పుడంటే..



టాలీవుడ్‌లోనే కాకుండా నేషనల్ వైడ్ గా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ మహేష్ బాబు – రాజమౌళి కాంబో. ఈ కాంబో ఎప్పటి నుంచో తెరపైకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఎట్టకేలకు ఈ కాంబో సినిమాకు సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. అసలైతే ఈ ఏడాది సమ్మర్ లోనే సినిమాను స్టార్ట్ చేయాలని అనుకున్నారు. కానీ స్క్రిప్ట్ పనులు ఆలస్యం కావడంతో జక్కన్న ఇంకాస్త ఎక్కువ టైమ్ తీసుకుంటూ ఉన్నాడు. 'గుంటూరు కారం' సినిమా మిక్స్ డ్ టాక్ తీసుకురావడంతో మహేష్ ఫ్యాన్స్ కొంచెం నిరాశతో ఉన్నారు. అయితే, రాజమౌళి సినిమా ద్వారా తిరిగి విజయపథంలోకి రావడం ఖాయమని వారి నమ్మకం. ఈ సినిమా గురించి వస్తున్న తాజా సమాచారం ప్రకారం, ప్రాజెక్ట్ 2025 జనవరిలో సెట్స్‌పైకి వెళ్ళనుందట. ఈ సినిమాలో మహేష్ బాబు ఎలాంటి పాత్రలో కనిపిస్తాడో చూసేందుకు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. మరొక ఆసక్తికరమైన టాక్ ఏమిటంటే వచ్చే నెలలోనే పూజా కార్యక్రమాలు ఉండవచ్చు అని తెలుస్తోంది. అక్టోబర్ 10న రాజమౌళి పుట్టినరోజు. బహుశా అదే టైక్ లో లాంచ్ కావచ్చని తెలుస్తోంది. ఇక సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమార్ కూడా ఉంటాడు అని ఒక టాక్ ఉంది. అది ఎంతవరకు నిజం అనేది రాజమౌళి క్లారిటీ ఇస్తే గాని నమ్మలేము. సూపర్ స్టార్ మహేష్ తన కెరీర్‌లో ఇప్పటివరకు చేయని, సరికొత్త పాత్రలో ఈ సినిమాలో కనిపించనున్నాడని వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యంతో ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కబోతోందట. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో ఉంటుంది అని ఇదివరకే కథ రచయిత విజేయేంద్ర ప్రసాద్ ఒక క్లారిటీ ఇచ్చారు. విదేశాల్లో షూట్ చేయబోయే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫీల్డ్ వర్క్, ప్రీప్రొడక్షన్ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. ముఖ్యంగా, భారీ విజువలైజేషన్, వర్క్ షాప్స్ పై జక్కన్న దృష్టి సారించాడు. మహేష్ బాబుకు రాజమౌళి దర్శకత్వంలో నటించడం అత్యంత ప్రత్యేకమై విషయం, కాబట్టి ఈ ప్రాజెక్ట్ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 2026 చివరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అంచనా. అంతకంటే ఎక్కువ సమయం కూడా పట్టవచ్చు. మొత్తం మీద, ఈ సినిమా టాలీవుడ్‌లో మాత్రమే కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో కూడా సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉంది. ఇక సినిమాలో స్టార్స్ గా ఎవరెవరు కనిపిస్తారు అనేది మరొక ఆసక్తికరమైన విషయం. హాలీవుడ్ నటులను కూడా తీసుకోవాలి అని జక్కన్న అనుకుంటున్నారట.

# ఉత్సవం' అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ. డెఫినెట్ గా అందరికీ నచ్చుతుంది: హీరోయిన్ రెజీనా కసాండ్రా



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షుకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి ?,

–డైరెక్టర్ అర్జున్ సాయి గారు ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్ గా అనిపించింది. ఈ కథలో సోల్ వుంది. నాటక రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. అది నాకు చాలా నచ్చింది.

–అర్జున్ సాయి సెన్సిబుల్ డైరెక్టర్. ఆడియన్స్ కి థియేటర్స్ కి తీసుకురావడానికి ఎలిమెంట్స్ కావాలో తెలిసిన డైరెక్టర్. చాలా అద్భుతమైన నటులు ఇందులో వున్నారు. అలాగే డీవోపీగా రసూల్ గారు, మ్యూజిక్ అనూప్ రూబెన్స్.. ఇలా అన్నీ చక్కగా కుదిరాయి.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?

–ఇందులో నేను కార్పోరేట్ ఎంప్లాయ్ గా కనిపిస్తాను. తనకి లవ్ మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్. నా క్యారెక్టర్ ఇండిపెండెంట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్ గా అనిపించింది.

మీరు చిన్నప్పుడు స్టేజ్ ప్లేస్ చేసేవారా?

–నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్, కాలేజ్ డేస్ లో ప్లేస్ చేశాను.

–ఈ సినిమాలో రంగస్థలం నటులు గురించి చాలా అద్భుతమైన సన్నివేశాలు వున్నాయి. అవన్నీ ఆడియన్స్ ని హత్తుకునేలా వుంటాయి.

దిలీప్ ప్రకాష్ గురించి ?

–దిలీప్ హార్డ్ వర్కింగ్ యాక్టర్. చాలా పాజిటివ్ సోల్. ఎప్పుడూ పాజిటివ్ మైండ్ సెట్ తో వుంటారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తనకి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను.

–ఈ సినిమాలో పని చేసిన అందరూ చాలా సిన్సియర్ గా పని చేశారు. ప్రకాష్ రాజ్ గారు, నాజర్ గారు థియేటర్స్ నుంచే వచ్చారు. వారితో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. చాలా నేర్చుకున్నాను.

మైత్రీ మూవీ మేకర్స్ సినిమాని రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది ?

–ఇది చాలా మంచి సినిమా. డైరెక్టర్ అర్జున్ సాయి తన తొలి సినిమాగా ఇలాంటి గొప్ప కథని చెప్పాలని అనుకున్నారు. దీనికి మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ సపోర్ట్ చేయడం, వారు తెలుగులో గ్రాండ్ గా విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది.

షార్ట్ టైం గోల్స్ ఉన్నాయా?

–నా ఫస్ట్ సినిమా ఎస్ఎంఎస్ చేసినప్పుడే వెర్సటైల్ యాక్టర్ గా వుండాలని భావించాను. అది నా నుంచి ఎప్పుడూ దూరం కాకుండా ఇన్నాళ్ళు పాత్రలు చేసుకుంటూ వచ్చాను. నేను చేయగల అన్ని రకాల పాత్రలు చేయడమే నా గోల్.

నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి ?

గోపిచంద్ మలినేని, సన్నీ డియోల్ గారి సినిమా చేస్తున్నాను. హిందీలో ఇంకో రెండు ప్రాజెక్ట్స్ వున్నాయి. అవి మేకర్స్ అనౌన్స్ చేశారు.

# దేవర కోసం తంగం అందాల షో



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన 'దేవర' సినిమాలో అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. రికార్డ్ స్థాయి బడ్జెట్ తో నందమూరి ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరిని మెప్పించే విధంగా దర్శకుడు దేవర సినిమాను రూపొందించినట్లు చెబుతున్నారు. ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న దేవర సినిమా ప్రమోషన్ లో జాన్వీ కపూర్ యాక్టివ్ గా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్ కి దేవర మొదటి కమర్షియల్ బ్రేక్ ను ఇవ్వబోతున్నట్లుగా ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. దేవర లో తంగం పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటల్లో ఎన్టీఆర్ తో సమానంగా డాన్స్ చేస్తూ, అందాల ఆరబోత చేసిన జాన్వీ కపూర్ చూపు తిప్పుకోనివ్వలేదు. తాజాగా మరోసారి దేవర కోసం అంటూ తన అందాల ఫోటోలను షేర్ చేసింది. దేవర పాటల కోసం, సీన్స్ కోసం జాన్వీ కపూర్ అందమైన ఔట్ ఫిట్ తో కనిపించింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇలా షేర్ చేసిన జాన్వీ కపూర్ నెట్టింట వైరల్ అయింది. సాధారణంగానే జాన్వీ కపూర్ ఫోటో షూట్స్ వైరల్ అవుతాయి. ఈసారి దేవర సినిమాలోని స్టిల్స్ ను ఆమె షేర్ చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. సాధారణంగా ఎన్టీఆర్ పక్కన ఏ హీరోయిన్ ఉన్నా తక్కువే అనిపిస్తూ ఉంటుంది. ఆయన ఇమేజ్ ముందు పెద్ద హీరోయిన్స్ కూడా చిన్న పోతారు. అలాంటిది జాన్వీ కపూర్ మాత్రం తన అందంతో దృష్టి తనవైపుకు తిప్పుకుంటుంది. ఈ స్థాయిలో అందం కేవలం జాన్వీ కపూర్ కే సాధ్యం అయిందంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నారు. ఆకట్టుకునే అందం తో జాన్వీ కపూర్ దేవర లో కనిపించనున్నట్లుగా ఈ ఫోటోలు షేర్ చేసింది. ఎన్టీఆర్ గత చిత్రం ఆర్ఆర్ఆర్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా దేవర సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. నేడు జాన్వీ కపూర్ తో కలిసి ముంబైలో జాతీయ మీడియా సమక్షంలో దేవర ట్రైలర్ ను ఎన్టీఆర్ రిలీజ్ చేయబోతున్నాడు. గతంలో సీనియర్ ఎన్టీఆర్, శ్రీదేవిల జంట కు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఇప్పుడు ఆయన మనవడు ఎన్టీఆర్, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కాంబో లో సినిమా వస్తున్న నేపథ్యంలో అందరూ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జాన్వీ కపూర్ టాలీవుడ్ ఎంట్రీ కోసం ఎదురు చూస్తున్న వారికి కచ్చితంగా విందు భోజనం మాదిరిగా గేమ్ ఛేంజర్ ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# కొండారెడ్డిపల్లి సోలార్ కరెంట్ రికార్డు



**మహబూబ్ నగర్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి.. రికార్డుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలోనే తొలి గ్రామంగా వెలిగిపోయేందుకు రెడీ అవుతోంది. ఈ మేరకు.. అధికారులు సర్వే కూడా ప్రారంభించారు. ఇంతకూ ఏ రికార్డు అనేగా మీ డౌటనుమానం. అదేనండి.. తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే.. కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్‌గా మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించారు. ఇందులో భాగంగానే.. టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. గ్రామస్తులు, రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి.. ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు వివరించారు. అయితే.. కొండారెడ్డిపల్లిలో సుమారు 499 గృహ వినియోగదారులు, 66 కమర్షియల్ కస్టమర్లతో పాటు 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తంగా 1451 విద్యుత్ వినియోగదారులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. అయితే.. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసే ప్రక్రియలో భాగంగానే.. గ్రామంలో మంగళవారం నుంచి ఇంటింటి సర్వే కూడా చేయడం మొదలుపెట్టారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి.. డీపీఆర్ తయారు చేయటంతో పాటుగా.. ఇతర ప్రక్రియలను కూడా అధికారులు మొదలుపెట్టున్నారు. దీంతో.. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ కాంతులతో వెలుగిపోనుంది. ఫలితంగా.. రాష్ట్రంలోనే పూర్తిస్థాయి తొలి సోలరైజ్డ్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లి రికార్డు క్రియేట్ చేయనుంది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే సీఎం రేవంత్ రెడి స్వగ్రామంగా కొండారెడ్డిపల్లికి చాలా పాపులారిటీ వచ్చింది. సొంత గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం గతంలో నుంచే పలు సేవా కార్యక్రమాలు చేస్తుండగా.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ రకరకాల అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే.. ఇప్పుడు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తీసుకొస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు



**హైదరాబాద్ :** తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీనే అధికారం చేపట్టగా.. మూడోసారి కాంగ్రెస్ సర్కార్ అధికారం రుచిచూసింది. అయితే.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు, సంచలన ఆరోపణలు చేస్తూనే ఉంది. అందులో ముఖ్యంగా అప్పుల విషయంలో.. నిత్యం విమర్శిస్తూనే ఉంది. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను.. అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబడుతూనే ఉంది. రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పనిలో అవినీతి చేసిందని.. లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై తీవ్ర భారం వేసిందంటూ విమర్శలు చేస్తోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అడ్డగోలు అప్పులకు.. రాష్ట్రంలో వచ్చే ఆదాయం వడ్డీ కట్టేందుకే సరిపోతుదంటూ సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో చేసిన అప్పుల చిట్టా పద్దుపై సోషల్ మీడియాలో పోస్టులు తెగ వైరల్ అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి పదే పదే ప్రస్తావించే సీఎం రేవంత్ రెడ్డి.. 9 నెలల్లోనే.. ఏకంగా 75,995 వేల కోట్ల అప్పు చేసినట్టుగా బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. నెలలు, తేదీలతో సహా ఎప్పుడెప్పుడు ఎంతెంత అప్పు తీసుకున్నారనేది సోషల్ మీడియాలో క్లియర్‌గా పోస్టుల రూపంలో పేర్కొంటున్నారు. ఇప్పటికే.. జులైలో జులైలో రూ. 7000 కోట్లు, ఆగస్టులో రూ. 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయగా.. సెప్టెంబర్ 3వ తేదీన 1000 కోట్లు అప్పు తీసుకుంది. కాగా.. ఈరోజు (సెప్టెంబర్ 10న) మరో 1500 కోట్లు అప్పు చేయనున్నట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రేవంత్ సర్కార్ మొత్తం రూ. 75,995 కోట్లు అప్పు చేసినట్టు చెప్తున్నారు. అందులో కేవలం బాండ్లు తాకట్టు పెట్టే రూ. 46,118 కోట్లు అప్పు చేసినట్టుగా పేర్కొంటున్నారు. ఇక మిగతా రూ. 29,877 కోట్లు వివిధ కార్పొరేషన్ల నుంచి అప్పు తీసుకున్నట్టు చెప్తున్నారు. అయితే.. ఇప్పుడు తాజాగా తీసుకొనున్న 1500 కోట్లు కూడా బాండ్ల వేలం ద్వారానే ఆర్బీఐ నుంచి తీసుకోనుందని పోస్టులు పెడుతున్నారు. డిసెంబర్ 07 కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా.. డిసెంబర్ 12వ తేదీ నుంచి రేవంత్ ప్రభుత్వ అప్పులు చేయటం మొదలు పెట్టిందంటూ పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.. అప్పటి నుంచి ఈరోజు వరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పుల చిట్టా పద్దును సోషల్ మీడియాలో పెడుతున్నారు. మరి ఈ చిట్టా పద్దులో ఎంత వరకు నిజముందనేది తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలే చెప్పాలి మరి..!

# రేవంత్ కు మాస్ ఇమేజ్




**హైదరాబాద్ :** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన సన్నిహితుల వద్ద తరచూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుంచి ఒక మాట వినిపిస్తూ ఉంటుందని చెబుతారు. "ముఖ్యమంత్రిని అవుతామని ఎప్పుడైనా అనుకున్నామా? దేవుడి పుణ్యమా అని అయ్యాం, భయపడుతూ కూర్చుకుంటే ఏ పని చేయలేం. వచ్చిన అవకాశాన్ని విడిచిపెట్టొద్దు. పాలనలో మన ముద్ర వేద్దాం. అనవసర భయాలకు పోవద్దు. మంచి చేసుకుంటూ పోదాం. ఏది జరిగితే అది జరుగుతుంది" అని వ్యాఖ్యానించేవారట. నిజానికి ఈ తెగింపే రేవంత్ కు కొత్త ఇమేజ్ ను తెచ్చి పెట్టిందని చెప్పాలి. రేవంత్ పాలనను తీసుకుంటే.. బోలెడన్ని సంచలన నిర్ణయాలు తీసుకోవటం కనిపిస్తుంది. అధికారంలో ఉన్నంత కాలంలో పాలన మీద తనదైన ముద్ర వేయాలన్న తహతహ రేవంత్ లో ఎక్కువగా కనిపిస్తుందని చెబుతారు. అందుకు తగ్గట్లే రేవంత్ తీరు ఉందని చెప్పాలి. ఎయిర్ పోర్టు మెట్రో కావొచ్చు.. మూసీ ప్రక్షాళన కావొచ్చు.. ఫోర్త్ సిటీ కావొచ్చు. ఇలా చెప్పుకుంటూ పోతే వినూత్నంగా ప్లాన్ చేసి.. హైదరాబాద్ ఇమేజ్ ను గ్లోబల్ చేయాలన్న పట్టుదల కనిపిస్తూ ఉంటుంది. ఈ కోవలోనే తెర మీదకు వచ్చింది హైడ్రా. విపత్తుల వేళ సాయం చేసేందుకు.. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ముఖ్యమంత్రి రేవంత్ కు సరికొత్త ఇమేజ్ ను తీసుకురావడమే కాదు.. ఆయనకు ఒకలాంటి మాస్ ఇమేజ్ ను తీసుకొచ్చింది. రేవంత్ ప్రభుత్వ గ్రాఫ్ విషయానికి వస్తే.. కొన్నిసార్లు అప్.. మరికొన్నిసార్లు డౌన్ అన్న పరిస్థితి. అందుకు భిన్నంగా హైడ్రా పుణ్యమా అని రేవంత్ సర్కారు గ్రాఫ్ దూసుకెళుతోంది. హైడ్రా పని తీరు మీద ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు మాత్రమే కాదు.. పాలకులు సైతం ఫోకస్ చేస్తున్నారు. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు వివరాల్ని తమకు షేర్ చేయాలని కోరుతున్న పరిస్థితి. ఏదైనా మంచి పని చేయాలన్నప్పుడు చాలానే అడ్డంకులు ఎదురవుతూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోకుండా.. పని మీదే ఫోకస్ తప్పించి.. మరే ఇతర ఒత్తిళ్లకు తలొగ్గదన్న సీఎం రేవంత్ క్లారిటీతో హైడ్రా అధికారులు దూసుకెళుతన్నారు. మొత్తంగా పాలనలో కొన్ని ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న రేవంత్ సర్కారుకు.. హైడ్రా అనుకోకుండా ఒక ఆయుధంగా మారటమే కాదు.. వ్యక్తిగతంగా సీఎం రేవంత్ ఇమేజ్ ను భారీగా పెంచేసిందని చెప్పాలి.

# అయోధ్య మందిరం నుంచి 400 కోట్ల జీఎస్టీ




**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం భారతదేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతంతో పాటు మతపరమైన నగరంలో చేరింది. రామ మందిరం కట్టినప్పటి నుంచి ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోంది. రామ మందిరాన్ని చూసేందుకు దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తున్నారు. ఆలయంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం తర్వాత, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ ఇప్పుడు రామ మందిరానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనుల ద్వారా జీఎస్టీ మొత్తం రూ. 400 కోట్లు వస్తుందని చెప్పారు. ఇది ఒక అంచనా అయినప్పటికీ పనులు పూర్తయిన తర్వాతే అసలు పన్ను ఎంతన్నది తేలనుంది. అయితే ఈ ఆలయ నిర్మాణాలకు సంబంధించిన ఆసక్తికర వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తాజాగా వెల్లడించారు. మహర్షి వాల్మీకి, శబరి, తులసీదాస్ ఆలయాలతో సహా 70 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 18 ఆలయాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వానికి 100శాతం పన్ను చెల్లిస్తామని? ఒక్క రూపాయి కూడా బకాయి పెట్టబోమని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలో చేపడుతున్న ఆలయాల ద్వారా ప్రభుత్వానికి రూ. 400 కోట్ల వరకు ఊు వసూలయ్యే అవకాశం ఉందని అంచనా వేసారు.

# సర్పంచ్ ఏకగ్రీవం




**వరంగల్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ కూయకముందే ఆ గ్రామంలో సర్పంచ్ ఎన్నిక పూర్తయ్యింది. గ్రామస్తులంతా ఏకమై సర్పంచ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి సంబంధించిన అవసరాలు తీర్చడంతో పాటు గ్రామంలో మూడు గుళ్లు కట్టించి, ఆ గుడిలో నిర్వహించే పండుగనాడు ప్రతి ఇంటికి ఖర్చుల నిమిత్తం వెయ్యి చొప్పున ఇవ్వాలని తీర్మానం చేసుకున్న సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి గ్రామంలో ఏకంగా విజయోత్సవ సంబరాలు కూడా నిర్వహించారు. ఈ ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాలో చోటు చేసుకుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చెరువుకొమ్ము తండా చర్చనీయాంశంగా మారింది. వరంగల్ జిల్లా చెరువుకొమ్ము తండాలో సుమారు 883 మంది వరకు జనాభా ఉండగా.. 700 మంది వరకు ఓటర్లు ఉన్నారు. కాగా గత పాలకవర్గం హయాంలో నిధుల లేమీ కారణంగా గ్రామంలో పెద్దగా అభివృద్ధి పనులు చేపట్టలేదు. దీంతో గ్రామంలో చాలావరకు సమస్యలు పేరుకుపోగా.. జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అంతేగాకుండా గ్రామ దేవతలైన బొడ్రాయి, కనకదుర్గమ్మ గుడి పండుగలు చేయకపోవడం, ఊరిలో హనుమంతుడి విగ్రహం లేకపోవడం వల్ల గ్రామంలో అరిష్టాలు జరుగుతున్నాయని అక్కడి ప్రజల్లో బలంగా పాతుకుపోయింది. దీంతో ఇటీవల గ్రామస్థులంతా సమావేశమయ్యారు. సమస్యలన్నింటిపై చర్చించారు. ఈ క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గా పని చేసిన ధరావత్ బాలాజీ అనే వ్యక్తి గ్రామస్థులంతా ఒప్పుకుంటే తానే సర్పంచ్ గా నిలబడతానని అక్కడి ప్రజలకు చెప్పాడు. తనను ఏకగ్రీవంగా సర్పంచ్ చేస్తే గ్రామ సమస్యలు పరిష్కరించడంతో పాటు సొంత పైసలతో ఊరిలో బొడ్రాయి, పోచమ్మ తల్లి, ఆంజనేయుడికి గుళ్లు కట్టిస్తానని, విగ్రహాలు పెట్టిస్తానని మాటిచ్చాడు. బొడ్రాయి పండుగ ఖర్చు కోసం గడప గడపకు రూ. 1000 చొప్పున పంచుతానని హామీ ఇచ్చాడు. తనను ఏకగ్రీవం చేస్తే తాను ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తానని చెప్పాడు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయకుండా, తనను ఏకగ్రీవం చేయాలని ధరావత్ బాలాజీ కండీషన్ పెట్టగా.. అందుకు గ్రామస్థులంతా ఒప్పుకున్నారు. ఇదిలా ఉంటే సర్పంచ్ గా ఏకగ్రీవం చేశాక మాట తప్పితే ఎలా అని కొందరు గ్రామస్థులు బాలాజీని ప్రశ్నించారు. దీంతో ఎన్నికలు రాకముందే తాను చెప్పిన పనులన్నీ ప్రారంభించి, పూర్తి చేస్తానని ధరావత్ బాలాజీ హామీ ఇచ్చారు. ఈ మేరకు ఊళ్లో వాళ్లంతా గ్రామంలో మీటింగ్ పెట్టుకుని అగ్రిమెంట్ పేపర్ రాసుకున్నారు. సర్పంచ్ అభ్యర్థి ధరావత్ బాలాజీతో పాటు గ్రామస్తులు అగ్రిమెంట్ పేపర్ లో సంతకాలు చేశారు. గ్రామస్థులు కోరిన మేరకు మూడు గుళ్లు, పండుగల నాడు ఇంటికి రూ. వెయ్యి చొప్పున ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్న ధరావత్ బాలాజీ గ్రామస్థులకు ఒక షరతు పెట్టాడు. పంచాయతీ ఎలక్షన్స్ సమయంలో కేవలం బాలాజీ ఇంటి నుంచి మాత్రమే నామినేషన్ వేయాలని, దీనిని అతిక్రమించి ఎవరైనా నామినేషన్ వేస్తే వారికి రూ. 50 లక్షల వరకు జరిమానా విధించేలా అగ్రిమెంట్లో రాయించాడు. ఒప్పంద పత్రంపై ఇరుపక్షాలవారు సంతకాలు చేయగానే సర్పంచ్ అభ్యర్థితో పాటు గ్రామస్తులంతా రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా.. మంగళవారం ఉదయం స్థానిక రెవెన్యూ అధికారులు గ్రామంలో వివరాలు సేకరించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని స్పష్టం చేశారు.

# వేములవాడ సమస్య తీరినట్టేనా




**కరీంనగర్ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తుల కష్టాలకు మోక్షం లభించనుంది. ఏళ్లనాటి కల తొందర్లోనే నెరవేరనుంది. రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అటు ఆలయంలోనూ.. ఇటు ఆలయం బయట పరిసరాల్లోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఆలయం లోపల సరైన నిర్వాహణ లేకపోవటమో.. లేక సరైన ఏర్పాటు చేయకపోవటమో కానీ.. మొత్తానికి రాజన్న దర్శనానికి వెళ్లే భక్తులకు మాత్రం క్యూలైన్లలో తిప్పలు తప్పటం లేదన్నది.. అందరికీ తెలిసిన కఠోర వాస్తవం. మరోవైపు.. దర్శనం చేసుకుని బయట సరదాగా షాపింగ్ చేద్దామనో.. లేదా పోచమ్మ గుడికో, భీముని ఆలయానికో.. లేదా గదులకో, బస్టాండుకో వెళ్దామంటే కూడా ఆ ఇరుకైన రోడ్డులో, రద్దీలో నడవాలంటేనే నరకం కనిపిస్తుంది. ఇక వాహనదారులకైతే చుక్కలు కనిపించాల్సిందే. ఎప్పుడెప్పుడు ఆ రోడ్ల విస్తరణ చేస్తారా.. ఈ కష్టాలు ఎప్పుడు తీరుతాయా అని భక్తులతో పాటు స్థానికులు కూడా ఏళ్లుగా ఎదురుచూస్తుండగా.. ఇన్నాళ్లకు శుభవార్త వినిపించింది. ఇక ట్రాఫిక్ కష్టాలు దూరం కావటంతో పాటు మెరుగైన వసతులు కూడా అందుబాటులోకి రానున్నాయి. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి గుడి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 80 ఫీట్ల వెడల్పు చేసే పనులకు సర్కారు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే.. భూసేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం నుంచి భూ సేకరణ నిమిత్తం ప్రకటన విడుదలైంది. దీంతో.. రోడ్డు విస్తరణ పనులకు మొదటి అడుగు పడింది. అయితే.. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ ఇప్పటికే 50 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కాగా.. ప్రస్తుతం రోడ్డు వెడల్పు పనులకు కూడా ముందడుగు పడటంతో.. స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మరోవైపు.. వేములవాడ ఆలయంలో తిరుపతి తరహాలో భక్తులకు వేగంగా దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనాన్ని కూడా అమలులోకి తీసుకువచ్చారు. అంతేకాకుండా.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో కోడెల సంరక్షణకు మూడు షెడ్లు నిర్మించారు. దాంతో పాటు గోశాలలో సీసీ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి కూడా పనులు మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే.. తిరుమల తరహాలోనే వేములవాడలో కూడా భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కాగా.. నిత్యాన్నదాన సత్రం కోసం.. ఆలయం సమీపంలోని శివార్చన స్టేజి దగ్గర సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు.

# కాళోజీ కళాక్షేత్రానికి రాజకీయ రంగు



**వరంగల్ :** ఓరుగల్లుకు ఐకాన్‌గా నిలిచిన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య క్రెడిట్ ఫైట్‌కు దారి తీసింది. ఈ క్రెడిట్ ఫైట్‌లో ఆ అపురూప నిర్మాణం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఆ చారిత్రక నిర్మాణం క్రెడిట్ మాదంటే మాదే అంటూ ఇరు పార్టీల నేతలు సవాళ్లు విసురుకుంటున్నారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలికను తెలిపిన గొప్ప కవి.. హక్కుల కోసం తన కలంతో గళమెత్తి నిగ్గదీసి కడిగేసిన ప్రజల మనిషి ప్రజాకవి కాళోజీ నారాయణరావు. పుట్టుక నీది ? చావు నీది. బతకంతా సమాజానిది అని మనిషి జీవిత సత్యాన్ని తన కవితల ద్వారా వివరించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. తెలంగాణ అస్తిత్వ పోరాటం కోసం తన కలంతో గళమెత్తి గర్జించిన కాళోజీ నారాయణరావు జ్ఞాపకార్థం హనుమకొండలో అపురూప నిర్మాణం రూపుదిద్దుకుంది. రవీంద్రభారతిని మరిపించేలా నిర్మాణమైన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడు ప్రజల చేత ప్రశంసలు అందుకుంటుంది. ఆ నిర్మాణం చూసి ఓరుగల్లు ప్రజలంతా వాహ్ అంటున్నారు. ఓరుగల్లు కు ఐకాన్ గా నిలిచిన ఈ భారీ నిర్మాణం ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. కాలోజీ కళాక్షేత్రం క్రెడిట్ మాదంటే మాది అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. 2014లో మేము శంకుస్థాపన చేశాం.. అనివార్య కారణాల వల్ల పూర్తి చేయలేకపోయాం. కానీ ఆ క్రెడిట్ అంతా కాంగ్రెస్ వారి ఖాతాలో వేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తూ హడావుడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దాస్య వినయ్ భాస్కర్ ఆరోపించారు. కేవసం రంగులు మాత్రమే వారు వేశారని విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం విమర్శలపై తాజా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శంకుస్థాపన చేసే పదేళ్లు గడిచిన పూర్తి చేయని దద్దమ్మలు మీరు అని ఆరోపించారు. పదేళ్ల కాలంలో కేవలం రూ. 40 కోట్లు ఖర్చుపెట్టి స్కెల్టన్ లా వదిలేసిన కాళోజీ కళాక్షేత్రాన్ని వెంటపడి పూర్తి చేశానని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అదనంగా మరో రూ. 45 కోట్ల నిధులు తీసుకొచ్చి కేవలం 8 నెలల వ్యవధిలోనే కాళోజీ కళాక్షేత్రం పూర్తిచేసి ప్రజలకు అంకితం ఇవ్వబోతున్నానని నాయిని అన్నారు.. వినయ్ భాస్కర్ రాజకీయ జీవితమంతా కబ్జాలు, కమిషన్లు తప్పా, ప్రజలకు ఏం చేశాడో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అంతేకాదు అబద్ధాలు ఆడడంలో ఆయనను మించిన వారు లేరు. ఇదే కళాక్షేత్రంలో దాస్యంకు నట విరాట పరాటా గోకర్ణ అనే అవార్డు ఇవ్వాలని సీఎంకు సిఫారసు చేస్తానని ఎమ్మెల్యే నాయిని అన్నారు. అయితే కాళోజీ కళాక్షేత్రం వివాదంపై ఓరుగల్లు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు విద్యావేత్తలు, కళాకారులు బిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా పదేళ్ల క్రితం 2014 సెప్టెంబర్ 9వ తేదీన కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పునాది రాయి వేశారు. పదేళ్లు గడిచిన కాలేజీ కళాక్షేత్ర నిర్మాణాన్ని 50% శాతం కూడా పూర్తి చేయలేదు. అసంపూర్తిగా మిగిలిపోయిన కాళోజీ కళాక్షేత్రం అనేక విమర్శలు మూటకట్టుకుంది. నేతలపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.